


PRGI Reg No. TGTEL/25/A0555

https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ,రంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 20, ఎడిటర్,చెరుకు ఉపేందర్, పేజిలు : 8, వెల రూ. 5, ఆదివారం - 22 - జూన్ - 2025

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# మరో సంచలన కార్యక్రమానికి శ్రీకారం

## వారికి ప్రతినెలా రూ.2,016 పెన్షన్

తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..

ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకెళ్తోంది రేవంత్ సర్కార్

కొత్తగా మొత్తం 4,021 మంది డయాలసిస్ రోగులకు నెలకు రూ.2,016 చొప్పున పెన్షన్లు మంజూరు

- హెచ్ఐవీ రోగులకు కూడా పెన్షన్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం
- 13వేల మందికి పైగా హెచ్ఐవీ రోగులు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకెళ్తోంది రేవంత్ సర్కార్. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రవేశ పెట్టింది. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా పథకాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని కిడ్నీ వ్యాధిగ్రస్తులకు గుడ్ న్యూస్ చెప్పింది. కిడ్నీ డయాలసిస్ పేషెంట్లు కొత్తగా మరికొంత మంది పెరిగారని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. కొత్తగా మొత్తం 4,021 మంది డయాలసిస్ రోగులకు నెలకు రూ.2,016 చొప్పున పెన్షన్లు మంజూరు చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ నూతన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగంగా పూర్తయింది. మే నెలలో 4,021 మంది డయాలసిస్ రోగులకు పెన్షన్లు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. కిడ్నీ రోగులు నిత్యం ఆస్పత్రులకు వెళ్లి డయాలసిస్ చేయించుకోవాల్సి ఉంటుంది. వారం వారం ఆస్పత్రికి వెళ్లాలి. లేదంటే ప్రాణానికే ప్రమాదం. ఈ నేపథ్యంలో కిడ్నీ రోగులకు పెన్షన్ మంజూరు చేయడం మిగతా..2లో

# నా దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం మాదే: పుతిన్


2లో

సుమీ ప్రాంతంలోకి 10 కిలోమీటర్ల మేర చొచ్చుకెళ్లిన రష్యా సైన్యం

నాటోలో చేరే ఆలోచనను ఉక్రెయిన్ విరమించుకోవాలని సూచన

పరిస్థితి తీవ్రం కాకముందే ఒప్పందం చేసుకోవాలని కీవ్‌కు పిలుపు


2లో

## కేసీఆర్, కేటీఆర్ లను కూడా విచారించాలి

- ఫోన్ ట్యాపింగ్ పై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు
- కేసును సీబీఐకి బదిలీ చేయాలని డిమాండ్
- ప్రభాకర్ రావుకు రాచమర్యాదలు చేస్తున్నారని మండిపాటు

## గిరిజన మహిళపై దాడి..
# తీవ్రంగా స్పందించిన కేటీఆర్

- బూర్గంపాడులో గిరిజన మహిళపై దాడిని ఖండించిన కేటీఆర్
- ఇది ముఖ్యమంత్రి పాలన తీరుకు నిదర్శనమని విమర్శ
- ఇలాంటి సీఎం ఉంటే రాజ్యాంగం ఎలా అమలవుతుందని ప్రశ్న
- రాహుల్, ప్రియాంక, ఖర్గేలకు కేటీఆర్ సూటి ప్రశ్నలు
- దేశ మహిళలకు ఇదేనా కాంగ్రెస్ ఇచ్చే గౌరవమని నిలదీత



హైదరాబాద్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళపై జరిగిన దాడి అత్యంత అమానుషమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ దురదృష్టకర సంఘటన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనా విధానానికి, పరిపాలన తీరుకు అద్దం పడుతోందని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇటువంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా కొనసాగితే రాష్ట్రంలో రాజ్యాంగం, చట్టబద్ధమైన పాలన ఎలా అమలవుతుంది?" మిగతా..2లో


2లో

## ప్రధాని మోదీకి గిన్నిస్ కానుకగా 'యోగాంధ్ర' కార్యక్రమం: మంత్రి లోకేశ్

- విశాఖలో యోగాంధ్ర అద్భుతంగా జరిగిందని మంత్రి లోకేశ్ ఆనందం
- ప్రజల చైతన్యంతోనే ఈవెంట్ విజయవంతం అయిందన్న లోకేశ్
- అమరావతే పరిపాలనా రాజధాని, అన్ని ప్రాంతాలకూ అభివృద్ధి
- విశాఖను దక్షిణ భారత ఐటీ హబ్‌గా తీర్చిదిద్ది 5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం




ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని

## సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు

అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు

దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

## ఈ నెల 27న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో నీటి విడుదల ప్రధాన అజెండా



2లో


ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు నీటి కేటాయింపులపై నిర్ణయం

ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం

# 'యోగాంధ్ర'తో అన్ని వర్గాలను ఏకం చేశారు


## యోగా దినోత్సవాన్ని 130 దేశాల్లో నిర్వహిస్తున్నారు: చంద్రబాబు

- యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి
- 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు
- విశాఖ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం
- "యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం
- 1.44 లక్షల మంది యోగా శిక్షకులు ఈ కార్యక్రమంలో నమోదు చేసుకున్నారు




2లో

విశాఖ: విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. "అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసింది. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు" అని మోదీ అన్నారు. "ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు" అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు.



విశాఖ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం

"యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం" అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. మిగతా..2లో




## ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం...
# స్పందించిన సోనియా గాంధీ

- ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంపై కేంద్ర ప్రభుత్వ మౌనం దౌత్య వైఫల్యమని సోనియా విమర్శ
- భారత నైతిక, వ్యూహాత్మక సంప్రదాయాలకు కేంద్రం వైఖరి దూరంగా ఉందని వెల్లడి
- టెల్ అవీవ్ దాడులు చట్టవిరుద్ధం, సార్వభౌమాధికార ఉల్లంఘనగా అభివర్ణన
- గాజాలో పరిస్థితులు ఇరాన్‌లో పునరావృతం కాకుండా భారత్ చూడాలని విజ్ఞప్తి



ఢిల్లీ: ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు, యుద్ధ వాతావరణంపై భారత ప్రభుత్వం అనుసరిస్తున్న మౌన వైఖరిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ విమర్శించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం మిగతా..2లో


2లో

## 'యోగాంధ్ర'పై జగన్ విమర్శలు... సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ కౌంటర్

- యోగాంధ్ర కోసం ప్రజాధనం వృథా చేస్తున్నారన్న జగన్
- ఘాటుగా స్పందించిన సీఎం చంద్రబాబు
- రుషికొండ ప్యాలెస్‌కు వందల కోట్లు ఖర్చు చేసిన వాళ్లు కూడా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం

# పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే

- సింధూ జలాల ఒప్పందంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- సింధూ నదీ జలాల ఒప్పందం పునరుద్ధరణ ఉండదని అమిత్ షా స్పష్టం
- పాకిస్థాన్ ఒప్పంద నిబంధనలు ఉల్లంఘించిందని ఆరోపణ
- పాక్‌కు వెళ్లే నీటిని కెనాల్ ద్వారా రాజస్థాన్‌కు మళ్లిస్తామని వెల్లడి



ఢిల్లీ: సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునఃప్రారంభించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ ఒప్పందంలోని నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని, ఇన్నాళ్లు అన్యాయంగా నీటిని పొందిందని, ఇకపై ఆ దేశం నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ, "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేము, కానీ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారతదేశానికి ఉంది. మేం అదే చేశాం" అని అన్నారు. మిగతా..2లో

PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# నా దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం మాదే: పుతిన్

రష్యా: రష్యా–ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడం లేదు. తాజాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ భవిష్యత్తుపై కీలకమైన వ్యాఖ్యలు చేశారు. తన దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం రష్యాకు చెందినదేనని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో కీవ్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూ, పరిస్థితి మరింత దిగజారకముందే చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. మాస్కోలో జరిగిన ఓ కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ, “రష్యన్లు, ఉక్రెయిన్లు చారిత్రకంగా ఒక్కటే. ఈ లెక్కన చూస్తే ఉక్రెయిన్ మొత్తం మాదే అవుతుంది. అయినప్పటికీ, కీవ్ సార్వభౌమత్వాన్ని గుర్తించడానికి మేం సిద్ధంగా ఉన్నాం” అని తెలిపారు. అయితే, క్షేత్రస్థాయి వాస్తవాలను ఉక్రెయిన్ అంగీకరించాలని, మాస్కో భౌగోళిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని ఆయన నొక్కిచెప్పారు. ప్రస్తుత సైనిక పరిణామాలపై పుతిన్ స్పందిస్తూ, “సరిహద్దు వెంబడి నిరంతర షెల్లింగ్‌తో ఉక్రెయిన్ మాకు ముప్పు కలిగిస్తోంది. అందుకే, ఒక భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మా బలగాలు సుమీ ప్రాంతంలోకి సుమారు 10 కిలోమీటర్ల వరకు వెళ్లాయి. ప్రస్తుతం ఆ ప్రాంతాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవడం మా లక్ష్యం కాదు. కానీ, పరిస్థితి తీవ్రంగా మారితే, దానిని మా అధీనంలోకి తీసుకునే అవకాశాన్ని కొట్టిపారేయలేం” అని హెచ్చరించారు. ఉక్రెయిన్ నాటోలో చేరాలనే ఆశను వదులుకోవాలని పుతిన్ గట్టిగా సూచించారు. “ఈ సైనిక చర్య మీ పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. అది మరింత తీవ్రరూపం దాల్చకముందే మాతో చర్చలకు వచ్చి, ఒక ఒప్పందం చేసుకోవాలి. రష్యా సైనికుడు ఎక్కడ అడుగుపెడితే, ఆ ప్రాంతం మాదే అవుతుందన్న నిజాన్ని గుర్తుంచుకోవాలి” అంటూ పుతిన్ ఉక్రెయిన్‌ను హెచ్చరించారు. ఉక్రెయిన్ లొంగిపోవాలని తాము కోరుకోవడం లేదని, కానీ వాస్తవాలను అంగీకరించి ముందుకు సాగాలని ఆయన వ్యాఖ్యానించారు.

# కేసీఆర్, కేటీఆర్ లను కూడా విచారించాలి

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కుటుంబాల జీవితాలతో ఆడుకుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈరోజు కరీంనగర్‌లో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ ప్రధానంగా హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా జరిగిందని, దీని వెనుక ఎవరున్నారో ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేసిన బండి సంజయ్, సిట్ దర్యాప్తు కేవలం తూతూమంత్రంగా సాగుతోందని విమర్శించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు అనేక కుటుంబాలను నాశనం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోయి, ఇప్పుడు సుప్రీంకోర్టు నుంచి ఊరట పొందితే రాచమర్యాదలు చేస్తున్నారని మండిపడ్డారు. “పెద్దాయన చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్‌రావు వాంగ్మూలం ఇచ్చిన నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులిచ్చి విచారించాలి. సిరిసిల్ల కేంద్రంగా జరిగిన ఫోన్ ట్యాపింగ్‌లో కేటీఆర్‌ను కూడా విచారించాలి” అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కుమ్మక్కై దోషులను కాపాడే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కేసును తక్షణమే సీబీఐకి బదిలీ చేయాలని, ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి కూడా ఇదే హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రానికి నేరుగా సీబీఐ విచారణ జరిపే అధికారం ఉంటే నిందితులను ఎప్పుడో చట్టప్రకారం శిక్షించేవాళ్లమని ఆయన వ్యాఖ్యానించారు.

# ఈ నెల 27న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి ఒక కీలక పరిణామం చోటు చేసుకోనుంది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఈ నెల 27వ తేదీన ప్రత్యేకంగా సమావేశం కానుంది. త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సమావేశంలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఖరీఫ్ సీజన్ అవసరాల నిమిత్తం నీటి విడుదలపై చర్చించి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుత సంవత్సరంలో ఇరు రాష్ట్రాల వాటాలు, ప్రాజెక్టులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, తాగునీటి అవసరాలు పోను సాగునీటికి ఎంత కేటాయించాలనే అంశాలపై అధికారులు కూలంకషంగా చర్చించనున్నారు. ఈ మేరకు కేఆర్ఎంబీ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చింది. రెండు రాష్ట్రాల అధికారులు తమ తమ రాష్ట్రాల అవసరాలు, డిమాండ్లను ఈ సమావేశంలో బోర్డు ముందు ఉంచనున్నారు.

### ‘యోగాంధ్ర’పై జగన్ విమర్శలు...

# సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ కౌంటర్

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా, గిన్నిస్ రికార్డు స్థాయిలో చేపట్టిన ‘యోగాంధ్ర’ కార్యక్రమంపై వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం ప్రజల డబ్బు వృథా చేస్తున్నారంటూ జగన్ చేసిన ఆరోపణలను చంద్రబాబు తిప్పికొట్టారు. విశాఖలో శనివారం ఆయన ఈ విషయంపై స్పందించారు. “కొన్ని సందర్భాల్లో కొందరి గురించి మాట్లాడటం కూడా అనవసరం. రుషికొండ ప్యాలెస్ నిర్మాణం కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన వ్యక్తులు ఇప్పుడు ఇలాంటి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉంది” అని చంద్రబాబు విమర్శించారు రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసేలా, కలుషితం చేసేలా ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. “ఇలాంటి భూతాన్ని (ప్రజలను తప్పుదోవ పట్టించే వారిని ఉద్దేశించి) ఎలా నియంత్రించాలో ప్రజలకు వివరించి వారిని చైతన్యపరుస్తాం” అని చంద్రబాబు తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం కూడా తన వంతు సహకారం అందించిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. “యోగాంధ్ర కార్యక్రమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.75 కోట్లు కేటాయించింది. ప్రజల శ్రేయస్సు కోసమే ఈ కార్యక్రమం చేపట్టాం” అని చంద్రబాబు వివరించారు. ప్రజల ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో మేలు చేస్తుందని, అలాంటి కార్యక్రమాలపై అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

### ప్రధాని మోదీకి గిన్నిస్ కానుకగా

# ‘యోగాంధ్ర’ కార్యక్రమం: మంత్రి లోకేశ్

అమరావతి: ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేరుస్తున్నారని, దానికి కృతజ్ఞతగా ఆయనకు ఒక గిన్నిస్ రికార్డును కానుకగా అందించాలనే సదుద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లోకేశ్ తెలిపారు. “మేము ఊహించిన దానికంటే ఎక్కువ మంది ప్రజలు యోగాంధ్ర కార్యక్రమానికి తరలివచ్చారు. ప్రజలలో వెల్లివిరిసిన చైతన్యం కారణంగానే యోగాంధ్ర ఇంతటి ఘన విజయం సాధించింది. ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపునకు స్పందించి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు” అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ముగియడానికి పటిష్టమైన ఏర్పాట్లే కారణమని ఆయన అన్నారు. “ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు నాపై మరింత బాధ్యతను పెంచాయి. యోగాంధ్ర కార్యక్రమం కేవలం ఒక ఈవెంట్ కాదు. ఇది యావత్ ఆంధ్రుల విజయం” అని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల గురించి మాట్లాడుతూ... “పరిపాలన సౌలభ్యం కోసమే అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేశాం. అయితే, అభివృద్ధిని అన్ని ప్రాంతాలకూ వికేంద్రీకరిస్తాం” అని లోకేశ్ స్పష్టం చేశారు. “విశాఖపట్నం నగరాన్ని దక్షిణ భారతదేశంలోనే అత్యున్నతమైన ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పం. దీని ద్వారా విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం,” అని మంత్రి నారా లోకేశ్ వివరించారు.

### ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని

# సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు




హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, దానిని ప్రక్షాళన చేసి పారదర్శకమైన పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో శనివారం ఆయన హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 14న ‘భూ భారతి’ చట్టాన్ని ఆవిష్కరించారని, ఈ చట్టాన్ని దశలవారీగా అమల్లోకి తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా మూడు విడతల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టగా, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో జూన్ 3 నుంచి 20 వరకు మిగిలిన ప్రాంతాల్లో సదస్సులు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులను నిర్వహించామని, వీటి ద్వారా ప్రజల నుంచి 8.58 లక్షల దరఖాస్తులు అందాయని మంత్రి వెల్లడించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేల దరఖాస్తులు రాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 61 వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48 వేలు, నల్గొండ జిల్లాలో 42 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ఒకరోజు ముందే ఆయా గ్రామాల్లో రైతులకు, ప్రజలకు ఉచితంగా దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వెళ్లి ఎలాంటి రుసుము తీసుకోకుండా దరఖాస్తులు స్వీకరించారని వివరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు కూడా అందజేశామన్నారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తుల్లో 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, మిగిలిన వాటిని కూడా వీలైనంత త్వరగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.



మొదటి పేజీ తరువాయి

# ‘యోగాంధ్ర’తో అన్ని వర్గాలను ఏకం చేశారు




యోగా దినోత్సవాన్ని 130 దేశాల్లో నిర్వహిస్తున్నారు: చంద్రబాబు

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. “యోగా దినోత్సవం రోజు విశాఖలో రికార్డు సృష్టించబోతున్నాం. 1.44 లక్షల మంది యోగా శిక్షకులు ఈ కార్యక్రమంలో నమోదు చేసుకున్నారు. నిన్న 22 వేల మంది గిరిజన విద్యార్థులు సూర్య నమస్కారాలతో గిన్నిస్ రికార్డు సాధించారు. రోజూ గంట సేపు యోగా చేస్తే ఎంతో మంచి ఫలితాలు ఉంటాయి. యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు. యోగాతో క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయి. యోగా దినోత్సవాన్ని 130 దేశాల్లో నిర్వహించుకుంటున్నారు. యోగాను అన్ని క్రీడల్లో భాగం చేయాలి. స్వర్ణాంధ్ర 2047 సాధనలో యోగాకు భాగస్వామ్యం కల్పిస్తాం. యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా ప్రధాని మోదీ మార్చారు. వికసిత్ భారత్‌లో భాగంగా రాష్ట్రాన్ని హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీగా మారుద్దాం. ప్రధాని స్ఫూర్తితో ఏపీలో నెల పాటు యోగాంధ్ర నిర్వహించాం. శరీరం, మనసు, ఆత్మ కలయికే యోగా. దీని వల్ల రోగనిరోధక శక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. యోగా ప్రజా ఉద్యమంగా మారింది.. జీవనశైలిలో భాగమైంది. రోజూ గంట పాటు యోగా చేయాలని పిలుపునిస్తున్నా. ఆసియా క్రీడలు, కామన్వెల్త్, ఒలింపిక్స్‌లో యోగాను చేర్చాలి. వన్ ఎర్త్–వన్ హెల్త్ సాధనకు అందరం కృషి చేద్దాం. యోగాంధ్ర కార్యక్రమం ట్రెండ్ సెట్టర్‌గా మారింది. ఇందులో భాగంగా 1.44 లక్షల మందికి శిక్షణ ఇచ్చాం. 1.40 లక్షలకు పైగా ప్రాంతాల్లో 2.17 కోట్ల మంది యోగాలో పాల్గొన్నారు. విశాఖలో నిర్వహించిన యోగాంధ్రలో 3 లక్షల మందికిపైగా పాల్గొన్నారు. యోగాంధ్రలో భాగంగా 1.70 కోట్ల మందికి ధ్రువపత్రాలు జారీ చేశాం” అని చంద్రబాబు తెలిపారు.

# గిరిజన మహిళపై దాడి.. తీవ్రంగా స్పందించిన కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో రాజ్యాంగం, చట్టబద్ధమైన పాలన ఎలా అమలవుతుంది?” అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళల భద్రత, గిరిజనుల హక్కుల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం పైనా కేటీఆర్ విమర్శలు సంధించారు. “రాహుల్ గాంధీ దేశ ప్రజలకు ఇస్తున్న హామీ ఇదేనా? ప్రియాంక గాంధీ దేశంలోని మహిళలకు ఇలాంటి గౌరవాన్నే కోరుకుంటున్నారా? కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రస్తావించే సమానత్వం అంటే ఇదేనా?” అంటూ ఆయన వరుస ప్రశ్నలు వేశారు. బూర్గంపాడు ఘటన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని బయటపెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం...

# స్పందించిన సోనియా గాంధీ

మొదటి పేజీ తరువాయి



ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దౌత్యపరమైన వైఫల్యంగా కనిపిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇది భారత దేశం యొక్క నైతిక, వ్యూహాత్మక సంప్రదాయాలకు విరుద్ధంగా ఉందని ఆమె పేర్కొన్నారు. టెహ్రాన్‌పై టెల్ అవీవ్ చేస్తున్న దాడులను సోనియా గాంధీ తీవ్రంగా ఖండించారు. ఇవి చట్టవిరుద్ధమైన చర్యలని, సార్వభౌమాధికారంపై జరిగిన దాడిగా ఆమె అభివర్ణించారు. ఇజ్రాయెల్ చర్యల వల్ల ప్రాంతీయంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరహా ఘర్షణలు అస్థిరతను మరింత పెంచి, కొత్త వివాదాలకు దారితీస్తాయని ఆమె హెచ్చరించారు. ఇరాన్, అమెరికా దేశాల మధ్య అణు ఒప్పందంపై చర్చలు జరుగుతున్న సమయంలో టెల్ అవీవ్, టెహ్రాన్‌లోని అణు కేంద్రాలపై దాడులు చేయడం సమర్థనీయం కాదని సోనియా గాంధీ అన్నారు. గాజాలో ఇజ్రాయెల్ సృష్టిస్తున్న మారణహోమంలో 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గాజా ప్రాంతం కరవు కోరల్లో చిక్కుకుని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గాజాలో జరిగిన విధ్వంసం వంటి పరిస్థితులు ఇరాన్‌లో పునరావృతం కాకుండా చూడాలని, భారత ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. భారతదేశానికి ఇరాన్, ఇజ్రాయెల్‌తో సుదీర్ఘకాలంగా దౌత్య సంబంధాలు ఉన్నాయని సోనియా గాంధీ గుర్తు చేశారు. ఇటీవలి న్యూఢిల్లీ, టెల్ అవీవ్ మధ్య రక్షణ, వాణిజ్యం, నిఘా రంగాల్లో సహకారం పెరిగినప్పటికీ, టెహ్రాన్‌తో భారత్‌కు చారిత్రక, నాగరిక, వ్యూహాత్మక బంధాలు కొనసాగుతున్నాయని ఆమె స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, యుద్ధ వాతావరణాన్ని నివారించడానికి భారత ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయంలో ఇరాన్ దౌత్యవేత్త మొహమ్మద్ జావాద్ హొస్సేనీ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇజ్రాయెల్ దురాక్రమణను భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఖండించాలని ఆయన కోరారు. ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ తమ దేశంలోని కీలక ప్రాంతాలను ధ్వంసం చేస్తోందని హొస్సేనీ ఆరోపించారు.

# పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే

మొదటి పేజీ తరువాయి



మేం అదే చేశాం” అని అన్నారు. ఈ ఒప్పందం పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే అంశం ఉందని, అయితే ఒకసారి దాన్ని ఉల్లంఘించిన తర్వాత రక్షించడానికి ఏమీ మిగలదని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి హక్కుగా దక్కిన నీటిని సంపూర్ణంగా వినియోగించుకుంటామని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కెనాల్ నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే జలాలను రాజస్థాన్‌కు మళ్లిస్తామని ఆయన వివరించారు. “ఇంతకాలం పాకిస్థాన్ అన్యాయంగా నీటిని పొందింది. ఇకపై ఆ దేశం గొంతు ఎండిపోవాల్సిందే” అంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు.

పాకిస్థాన్‌పై తీవ్ర ప్రభావం

1960వ దశకంలో భారత్, పాకిస్థాన్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. అయితే, పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటన తర్వాత ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేసింది. ఈ నిర్ణయం పాకిస్థాన్‌కు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆ దేశ నీటి సరఫరా వ్యవస్థ ప్రధానంగా సింధూ జలాలపైనే ఆధారపడి ఉంది. వ్యవసాయానికి వినియోగించే నీటిలో దాదాపు 80 శాతం ఈ ఒప్పందం ద్వారానే లభిస్తోంది. పాకిస్థాన్ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 25 శాతం ఈ నదీ జలాల కారణంగానే వస్తుందంటే, భారత తాజా నిర్ణయం భవిష్యత్తులో ఆ దేశంపై ఎంతటి ప్రభావాన్ని చూపనుందో అర్థం చేసుకోవచ్చు.

# మరో సంచలన కార్యక్రమానికి శ్రీకారం

మొదటి పేజీ తరువాయి



ఈ నేపథ్యంలో కిడ్నీ రోగులకు పెన్షన్ మంజూరు చేయడం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయం గా చెప్పవచ్చు. ఈ నిర్ణయంతో కిడ్నీ రోగులు ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉంటుంది. మరోవైపు రాష్ట్రంలోని హెచ్‌ఐవీ రోగులకు కూడా పెన్షన్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే 13వేల మందికి పైగా హెచ్‌ఐవీ రోగులు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో త్వరలో అన్ని రకాల కొత్త పెన్షన్ల కోసం లబ్ధిదారుల ఎంపిక జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆర్థిక శాఖ అనుమతులు సైతం కోరింది. ఆర్థిక శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే కొత్త పెన్షన్లు అందించడం ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం పెన్షన్ల కోసం నెలకు రూ.993 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా చేయూత పథకం కింద ప్రతి నెలా రూ. 4వేలు పెన్షన్ అందించనున్నట్లు పేర్కొంది.

# ఇప్పటిదాకా న్యూస్ రీలే, అసలు సినిమా ముందుంది



అమరావతి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో ప్రజలు చూసింది కేవలం ఒక న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మొదలు కాలేదని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ ఏ బాధ్యతలు అప్పగించినా వాటిని సమర్థవంతంగా నిర్వర్తించడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, నితిన్ గడ్కరీ తన భవిష్యత్ ప్రణాళికలు, పార్టీలో తన స్థానం గురించి పంచుకున్నారు. “ఇప్పటివరకు మీరు చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, వారికి ఎలాంటి బాధ్యతలు అప్పగించాలి అనే విషయాలను పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ నాకు ఏ బాధ్యత అప్పగించినా దాన్ని చిత్తశుద్ధితో నెరవేరుస్తాను” అని గడ్కరీ తెలిపారు. ఇటీవల తాను రోడ్ల నిర్మాణ పనుల కంటే వ్యవసాయం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గత 11 ఏళ్ల మోదీ పాలన గురించి ప్రస్తావిస్తూ, విదర్భ ప్రాంతంలో రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు కృషి చేయాలన్నదే తన ప్రధాన ఆకాంక్ష అని గడ్కరీ అన్నారు. దేశంలో తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలోని తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. “దేశ జనాభానే దీనికి ప్రధాన కారణం. జనాభా నియంత్రణను భాషాపరమైన లేదా మతపరమైన సమస్యగా చూడకూడదు. దాన్ని ఒక ఆర్థిక సమస్యగా పరిగణించాలి. దేశంలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నప్పటికీ, జనాభా పెరుగుదల వల్ల ఆ ఫలాలు అందరికీ పూర్తిస్థాయిలో అందడం లేదు” అని ఆయన విశ్లేషించారు. గత రెండు పర్యాయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అనేక రంగాల్లో గొప్ప విజయాలు సాధించిందని గడ్కరీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశ ప్రగతికి దోహదపడిన పలు కీలక నిర్ణయాలను, పథకాలను ఆయన ప్రస్తావించారు.

# సీసీటీవీ ఫుటేజ్ బహిర్గతపరచాలని డిమాండ్.. స్పందించిన ఎన్నికల సంఘం

మహారాష్ట్ర : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని బహిర్గతం చేయాలంటూ ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్లపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. అటువంటి చర్య చట్టవిరుద్ధమని, ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని స్పష్టం చేసింది. గత ఏడాది మహారాష్ట్రలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, పోలింగ్ సమయంలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు గుప్పించాయి. ఈ క్రమంలోనే, పోలింగ్‌కు సంబంధించిన 45 రోజుల సీసీటీవీ ఫుటేజీని బయటపెట్టాలని డిమాండ్ చేశాయి. “2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికలతో పాటు, మహారాష్ట్ర సహా అన్ని రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు చెందిన ఓటరు జాబితాలను విడుదల చేయాలి. అలాగే, మహారాష్ట్ర ఎన్నికల సీసీటీవీ ఫుటేజీని కూడా ఈసీ బహిర్గతం చేయాలి” అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల నేపథ్యంలో ఎన్నికల సంఘం తన వైఖరిని స్పష్టం చేసింది. “సీసీటీవీ ఫుటేజీ ద్వారా ఒక సమూహాన్ని లేదా ఓటర్‌ను తేలికగా గుర్తించే అవకాశం ఉంటుంది. దీనిని బహిర్గతం చేస్తే, ఓటు వేసినవారు, వేయనివారు కూడా సామాజిక వ్యతిరేక శక్తుల నుంచి ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉంది. ఓటర్లను బెదిరించేందుకూ ఆస్కారం ఉంటుంది. కాబట్టి, ఈ ఫుటేజీని బయటపెట్టడం నిబంధనలకు విరుద్ధం. అలా చేయడం వల్ల చట్టపరమైన సమస్యలు కూడా తలెత్తవచ్చు. ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే ఉద్దేశించినవి.

# ఇజ్రాయెల్‌లోని భారతీయులకు జరిమానా ప్రచారంపై స్పందించిన భారత్



ఢిల్లీ: ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులు అక్కడి భారత రాయబార కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, లేని పక్షంలో జరిమానాలు లేదా జైలు శిక్షలు విధిస్తారంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటువంటి నిరాధారమైన ప్రచారాలను నమ్మవద్దని ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం తెలియజేసింది. కొంతకాలంగా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న ఒక సమాచారం ఇజ్రాయెల్‌లోని భారత పౌరుల్లో ఆందోళన కలిగిస్తోంది. దీని ప్రకారం, ప్రతీ భారతీయుడు ఎంబసీలో రిజిస్టర్ చేసుకుని, వెంటనే స్వదేశానికి తిరిగి వచ్చేయాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని ఆ సందేశంలో పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం దీనిపై స్పందించింది. ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఈ ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని కొట్టిపారేసింది. రాయబార కార్యాలయం వద్ద భారత పౌరుల పేర్ల నమోదు అనేది పూర్తిగా వారి సంక్షేమం కోసమేనని అధికారులు వివరించారు. సంక్షోభ పరిస్థితులు తలెత్తినప్పుడు వారిని సులభంగా సంప్రదించడానికి, భారత ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, ఇతర సౌకర్యాలు వారికి అందేలా చూడటానికి ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు. అంతే తప్ప, ఇది తప్పనిసరి కాదని, దీనికి ఎలాంటి జరిమానాలు గానీ, శిక్షలు గానీ ఉండవని స్పష్టం చేశారు. కచ్చితమైన సమాచారం కోసం ఎంబసీ విడుదల చేసే అధికారిక ప్రకటనలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు  జాతీయ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# అన్నీ ఆ 13,000 రూపాయల్లోనే!

## దిగువ మధ్యతరగతి సగటు ఆదాయం రూ.33 వేలు

వచ్చేదే అరకొర. పొదుపుగా వాడుకోవాలి. అందులోనే దాచుకోవాలి. అనుకోని ఖర్చులు ఎదురైతే ఎలా అని వెంటాడే ఆలోచనలు.. ఇదీ పైసా పైసా లెక్కబెట్టే ఓ సగటు దిగువ మధ్య తరగతి 'జీవి'తం. దేశంలో దిగువ మధ్య తరగతికి చెందిన వ్యక్తుల సగటు ఆదాయం నెలకు రూ. 33,000. ఖర్చులు రూ. 20,000 వరకు ఉంటున్నాయి. మిగిలిన రూ.13 వేల్లోనే వారి కలలు, ఆకాంక్షలు, నిర్ణయాలు అన్నీ ముడిపడి ఉంటున్నాయని 'హోమ్ క్రెడిట్' సంస్థ నివేదిక చెబుతోంది. గతేడాదితో పోలిస్తే ఆయా విభాగాల్లో నెలవారీ సగటు వ్యయాలూ పెరిగాయని వెల్లడించింది. దేశవ్యాప్తంగా 1.8 కోట్ల మంది కస్టమర్లున్న బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ 'హోమ్ క్రెడిట్ ఇండియా' విడుదల చేసిన 'ద గ్రేట్ ఇండియన్ వాలెట్-2025' నివేదిక ప్రకారం నెలవారీ వ్యయాలు పోను తమ ఆదాయంలో కొంత మొత్తాన్ని పొదుపు చేస్తున్న వారు 50% మంది మాత్రమే. ఖర్చులతోనూ వెళ్లదీస్తూ, ఆదా చేయలేకపోతున్నవారు 38% మంది ఉన్నారు. 12% మంది నెలవారీ అవసరాల కోసం అప్పు చేస్తున్నారు. ప్రాంతాలు, తరాల వారీగా ఆదాయాల్లో వ్యత్యాసం, కొనుగోళ్ల తీరు వేరుగా ఉందని ఈ నివేదిక తెలిపింది.

### ఆదాయం రూ.5 లక్షలలోపు..

వార్షికాదాయం రూ.5 లక్షలలోపు ఉన్న కుటుంబాల ఆదాయాలు, ఖర్చులు, పొదుపుల ఆధారంగా 17 నగరాలలోని 18-55 ఏళ్ల వయసున్న వ్యక్తుల నుంచి సేకరించిన సమాచారంతో ఈ నివేదిక రూపొందించారు. వీరిలో పురుషులు 84%, స్త్రీలు 16% ఉన్నారు. జెన్ -జడ్ (13-28 ఏళ్లు) 19%, మిలీనియల్స్ (29-44 ఏళ్లు) 53, జెన్ -ఎక్స్ (44-59 ఏళ్లు) 28% ఉన్నారు. సర్వేలో పాల్గొన్నవారిలో కార్మికులు 42 %, వ్యాపారులు 29, వేతన జీవులు 22, స్వయం ఉపాధి పొందుతున్నవారు 7% ఉన్నారు.

### పొదుపులో జెన్ -జడ్

జెన్ -జడ్ తరంలో అత్యధికంగా 56% మంది పొదుపు చేస్తుండడం ఆసక్తి కలిగిస్తోంది. మిలీనియల్స్‌లో ఇది 53%. వీరితో పోలిస్తే జెన్ -ఎక్స్‌లో తక్కువగా 41% మంది మాత్రమే సేవింగ్స్‌కు మొగ్గు చూపుతున్నారు. వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచన ఉన్నవారిలో జెన్ -జడ్ తరం నుంచి 33% ఉన్నారు. లక్ష్యాలను చేరుకోవడానికి ఆర్థిక మార్గదర్శకులు కావాలని 58% మంది భావిస్తున్నారు. జెన్ -జడ్ విషయంలో ఈ సంఖ్య 65%, మిలీనియల్స్‌లో 59% ఉన్నారు. ఇక భారత్‌లో దక్షిణాది రాష్ట్రాలు అత్యధిక సగటు ఆదాయం రూ.38,600 నమోదు చేయగా, ఉత్తరాది, తూర్పున ఇది సగటున రూ.30,300గా ఉంది. బెంగళూరు రూ.45,700తో తొలి స్థానంలో నిలిచింది. రూ.39,200తో హైదరాబాద్, రూ.35,800 తో ముంబై ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

### ఆకాంక్షలతోపాటు ఆందోళనలు..

వచ్చే అయిదేళ్లలో వ్యాపారం ప్రారంభించడం, విస్తరించాలని 23% మంది లక్ష్యంగా చేసుకున్నారు. ఇల్లు కొనుక్కోవాలని 23% ఆకాంక్షించారు. పిల్లల విద్యకు పొదుపు చేయాలని 15% మంది, రుణాల చెల్లింపు 11%, కారు కొనుగోలు 11%, విదేశీ టూర్ వెళ్లాలని 7% మంది భావిస్తున్నారు. దాదాపు 60% మంది తమ ఆర్థిక భవిష్యత్తు గురించి ఆందోళనగా ఉన్నారు. పిల్లల చదువులకు ఖర్చులు సరిపోవడం లేదని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే తగినంత పొదుపు లేదని, రుణాలు తిరిగి చెల్లించలేకపోతున్నామని, ఉద్యోగం లేదా ఆదాయ వనరు కోల్పోయామని, పదవీ విరమణకు సరిపడా డబ్బు లేవని ఆవేదన చెందుతున్నారు.

### దుకాణాలకు వెళ్లి..

దుస్తులు, ఫ్యాషన్ , మొబైల్ ఫోన్స్, గృహోపకరణాలు, సరుకులు, మందులు.. ఈ విభాగాల్లో కస్టమర్లు ప్రత్యక్షంగా దుకాణాలకు వెళ్లి కొనుగోలు చేసేందుకే మొగ్గు చూపుతున్నారు. మొత్తం కొనుగోళ్లలో ఏకంగా 83-85% ఆఫ్‌లైన్ లోనే నమోదు కావడం గమనార్హం. బస్సు, రైలు టికెట్ బుకింగ్స్, ఫుడ్ ఆర్డర్స్‌లో ఆఫ్‌లైన్ వాటా 58-59%గా ఉంది. రుణాల చెల్లింపుల్లో 50%, బిల్ పేమెంట్స్‌లో 54% ఆన్‌లైన్‌లోనే చేస్తున్నారు.

**రూ.20వేల వరకు ఖర్చులకే సరిపోతోంది**

**పొదుపు చేయగలుగుతున్న వారు 50% మంది**

**భారీగా పెరిగిన పిల్లల చదువు వ్యయం**

**గతేడాదితో పోలిస్తే 34% పెరుగుదల**

**దుకాణాలకు వెళ్లి కొంటున్నారు**

**'ద గ్రేట్ ఇండియన్ వాలెట్-2025' నివేదిక**

**కొనుగోళ్లలో సుమారు 85% ఆఫ్‌లైన్ లోనే**

# ఫ్యూచర్ సిటీ ఇక భారత్ ఫ్యూచర్ సిటీ

**పేరు మార్చిన ప్రభుత్వం**


**కేంద్ర ప్రభుత్వానికి మెట్రో రెండో దశ పార్ట్-2బి డీపీఆర్ సమర్పణ**

**3 కారిడార్లలో 81.6 కి.మీ మేర నిర్మాణం**

**నిర్మాణ వ్యయం రూ.19,579 కోట్లు**

**ఆర్‌జీఐఏ నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ వరకు 39.6 కి.మీ**

**మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీ పేరును భారత్ ఫ్యూచర్ సిటీగా మార్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మానస పుత్రికగా భావించి దూరదృష్టితో హైదరాబాద్ మహా నగరానికి అదనపు ఆకర్షణగా నాలుగో నగరాన్ని (ఫ్యూచర్‌సిటీ) నిర్మించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి రూపకల్పన జరుగుతోంది. ఇకపై ఫ్యూచర్ సిటీ (ఫోర్త్‌సిటీ)ని భారత్ ఫ్యూచర్‌సిటీ పేరుతో ప్రభుత్వం అభివృద్ధి చేయనుంది. ఇప్పటికే ఫ్యూచర్ సిటీలో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తాజాగా మెట్రో రైలు మార్గాన్ని సైతం భారత్ ఫ్యూచర్ సిటీ లోపలి వరకు నిర్మించేందుకు హైదరాబాద్ మెట్రోరైలు సంస్థ సర్వే చేపట్టి సమగ్ర ప్రాజెక్టు నివేదికను రూపొందించింది. ఈమేరకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఔటర్ రింగురోడ్డు మీదుగా కొంగరకలాన్ ఎగ్జిట్ నుంచి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ మీదుగా మీర్‌ఖాన్‌పేట వరకు సుమారు 39.6 కి.మీ మేర మెట్రో రైలు మార్గాన్ని నిర్మించేందుకు డీపీఆర్‌ను హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి శనివారం వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశలోని పార్ట్-2బీ డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి అందజేసినట్టు తెలిపారు. రెండోదశలోని పార్ట్-2బీని మూడు మార్గాల్లో నిర్మించేందుకు ప్రతిపాదనలతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రూపొందించామన్నారు. ఇందులో ఆర్‌జీఐఏ నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ వరకు 39.6 కి.మీ (రూ.7,168 కోట్లు), జేబీఎస్ నుంచి మేడ్చల్ వరకు 24.5 కి.మీ (రూ.6,946 కోట్లు), జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు 22 కి.మీ (రూ.5,465 కోట్లు) కారిడార్లు ఉన్నాయి. ఈ మూడు కారిడార్లు కలిపి మొత్తం 86.1 కి.మీ దూరం ఉండగా, వాటి మొత్తం నిర్మాణ వ్యయం రూ.19,579 కోట్లు అవుతుందని తెలిపారు. ఇంతకు ముందు రెండో దశ పార్ట్-ఏ కింద 5 కారిడార్లకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి అందజేశామని, వాటి మొత్తం దూరం 76.4 కిలోమీటర్లని ఆయన పేర్కొన్నారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా నిర్మాణం చేపడతాయని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా 30శాతం(రూ.5,874 కోట్లు), కేంద్ర ప్రభుత్వ వాటా 18 శాతం(రూ.3,524 కోట్లు) ఉంటుందని, మిగిలిన మొత్తాన్ని అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి అప్పులుగా 48 శాతం (రూ.9,398 కోట్లు) తీసుకొని నిర్మాణం చేపడతామని వివరించారు. ఇందులో పీపీపీ విధానంలో 4శాతం నిధులు సుమారు రూ.783 కోట్లు ఇతర ప్రైవేటు సంస్థలు పెట్టుబడి పెడతాయన్నారు.

# అమెరికాలో మన విద్యార్థులకు ఊరట

**స్టెమ్ కోర్సుల్లో అత్యధిక ఓపీటీ మనవాళ్లకేఅమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్‌లో ఎక్కువ అవకాశాలు**



**విదేశీ విద్యార్థులకు అత్యధికంగా ఓపీటీ అవకాశాలిచ్చిన మొదటి 3 కంపెనీలు ఇవీ**

| | |
|---|---|
| ✦ అమెజాన్ | 6,679 |
| ✦ గూగుల్ | 1,778 |
| ✦ మైక్రోసాఫ్ట్ | 1,496 |

వాణిజ్య విభాగం: అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసిన విదేశీ విద్యార్థులకు, అక్కడి కంపెనీల్లో వృత్తి పరమైన అనుభవం పొందేందుకు ఉపకరించే ఓపీటీ(ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్) ఎంపికలు 2023తో పోలిస్తే 2024లో భారీగా పెరిగాయి. 2023లో 1,60,627 మందికి ఓపీటీ అవకాశాలను కంపెనీలు కల్పించాయి. 2024లో ఈ సంఖ్య 21.1% అధికమై 1,94,554కు చేరింది. యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ(డీహెచ్‌ఎస్) తాజాగా విడుదల చేసిన స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(ఎస్ఈవీఐఎస్) గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. మన దేశం నుంచి అత్యధికంగా తరలివెళ్లే ఇంజినీరింగ్ విద్యార్థుల్లో ఎక్కువమంది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్/మ్యాథ్‌మ్యాటిక్స్ (స్టెమ్) ఎంఎస్ కోర్సుల్లో చేరుతుంటారు. స్టెమ్ ఓపీటీ విభాగంలో అధిక అవకాశాలు భారతీయులకే లభించాయి. రెండేళ్ల పొడిగింపునకు 54% మందికి అనుమతి: ఎఫ్-1 వీసాపై అమెరికాలో ఉండే విదేశీ విద్యార్థులు, ఓపీటీ కింద తమ చదువు/విభాగానికి సంబంధించిన రంగంలోని కంపెనీల్లో పనిచేసేందుకు అనుమతి ఉంటుంది. తమ కోర్సులో భాగంగానూ, డిగ్రీ పూర్తి చేశాక కూడా ఓపీటీ కింద కంపెనీల్లో పనిచేసుకోవచ్చు. స్టెమ్ కోర్సులు అభ్యసించిన వారు, స్టెమ్ ఓపీటీని రెండేళ్ల పాటు పొడిగించుకోవచ్చు కూడా. స్టెమ్ ఓపీటీని పొడిగించుకునేందుకు 2024లో అనుమతి పొందిన వారి సంఖ్య 95,384కు చేరింది. 2023తో పోలిస్తే, ఈ సంఖ్య 54% అదనం. స్టెమ్ ఓపీటీలో 48% మన వాళ్లకే: స్టెమ్ ఓపీటీ లభించిన వారి సంఖ్య 2024లో 1,65,524గా ఉంది. ఇందులో 48% మంది మన విద్యార్థులు కాగా, 20.4% మంది చైనీయులు.

# అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్లు 20 శాతం పెంపు!

**'జనగణన'తో పునర్విభజన చేసినా సమానంగా పెంచే యోచనలో కేంద్రం**

**దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా చూసేందుకే**

**ఉత్తరాదిలో జనాభా పెరిగిందని చెప్పేందుకు సాక్ష్యాధారాలేవీ లేవంటున్న కేంద్ర ప్రభుత్వ వర్గాలు**

**జనగణన తర్వాతే స్పష్టత వస్తుందన్న అభిప్రాయాలు**


**వచ్చే పార్లమెంటు సమావేశాల్లోనే 'జమిలి' బిల్లు**

**నియోజకవర్గాల పునర్విభజన, మహిళలకు 33 శాతం కోటాపై స్పష్టత ఇవ్వనున్న కేంద్రం**

**జస్టిస్ వర్మ తొలగింపునకు మహాభియోగ తీర్మానం**

**సరళీకృత ఆదాయ పన్నుపై కొత్త బిల్లు**

**జూలై 21 నుంచి ఆగస్టు 11 వరకు సమావేశాలు**



న్యూఢిల్లీ,: దేశంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం.. ఈ విషయంలో జనాభా పెరుగుదలతో సంబంధం లేకుండా నిర్ణయం తీసుకునే యోచనలో ఉంది. ఈ మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సమానంగా 20 శాతం చొప్పున లోక్‌సభ స్థానాలను పెంచాలని భావిస్తోంది. జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే జనాభా నియంత్రణను కట్టుదిట్టంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే ఆందోళనల నేపథ్యంలో కేంద్రం ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 1971లో జనాభా లెక్కల సేకరణ జరిగినప్పుడు దేశ జనాభా 55 కోట్లు మాత్రమే ఉండేదని, ఇప్పుడు దాదాపు 145 కోట్లకు చేరుకున్నందున లోక్‌సభ సీట్లను పెంచక తప్పదని కేంద్రం భావిస్తోంది. అయితే నియోజకవర్గాల సంఖ్యను స్తంభింపజేయాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను తిరస్కరిస్తూనే.. దక్షిణాదికి ఇబ్బంది లేకుండా అన్ని రాష్ట్రాలకు సమానంగా నియోజకవర్గాల సంఖ్యను పెంచడం సముచితమైందన్న యోచనలో ఉంది. నిజానికి దక్షిణాదితో పోలిస్తే ఉత్తరాది జనాభా పెరిగిందని చెప్పేందుకు సాక్ష్యాధారాలేమీ లేవని, జనగణన తర్వాతే ఈ విషయంలో స్పష్టత వస్తుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. జూలై 21 నుంచి ఆగస్టు 11 వరకు జరిగే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికల బిల్లును ప్రవేశపెట్టేందుకు మోదీ సర్కారు రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే జనాభా లెక్కల సేకరణకు నోటిఫికేషన్ జారీ చేసిన దృష్ట్యా నియోజకవర్గాల పునర్విభజన, మహిళలకు 33 శాతం కోటాపై ఈ సమావేశాల్లో స్పష్టతనివ్వాలని భావిస్తోంది.

ఈ రెండు అంశాలను జమిలి ఎన్నికలకు ముడిపెడుతూ 2029లో దేశవ్యాప్తంగా లోక్‌సభకు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ బిల్లులను వర్షాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. జనగణనపై పార్లమెంటులో ప్రకటన చేసేటప్పుడే సామాజిక, ఆర్థిక వివరాలను కూడా తాము సేకరించనున్నట్లు కేంద్రం వెల్లడించే అవకాశాలున్నాయి. కాగా, వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మపై మహాభియోగ తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. దీంతోపాటు ప్రస్తుత ఆదాయ పన్ను చట్టంలోని సంక్లిష్టతలను, లొసుగులను తొలగించి సామాన్యులకు అర్థమయ్యే భాషలో కొత్త బిల్లును కూడా ఈ సమావేశాల్లోనే ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి తర్వాత పాక్‌పై ప్రారంభించిన యుద్ధాన్ని కేవలం నాలుగు రోజుల్లోనే ముగించడంతో ఉభయసభల్లో గందరగోళం సృష్టించేందుకు ప్రతిపక్షాలు సమాయత్తమవుతున్న నేపథ్యంలో వారి దృష్టిని మళ్లించేందుకు కీలకమైన బిల్లులతో ముందుకు రావాలని మోదీ సర్కారు యోచిస్తున్నట్లు తెలిపాయి. తన నివాసంలో భారీ ఎత్తున నోట్ల కట్టలు లభ్యమైనప్పటికీ అందుకు బాధ్యత వహించేందుకు నిరాకరించిన జస్టిస్ యశ్వంత్‌వర్మను తొలగిస్తూ పార్లమెంటు ఉభయసభల్లో ఆయనపై మహాభియోగ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. మార్చి 14న జస్టిస్ వర్మ అధికార నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు భారీ ఎత్తున నోట్లకట్టలు లభ్యం కావడానికి ఆయన అనైతికచర్యలే కారణమని సుప్రీంకోర్టు నియమించిన కమిటీ తన 64 పేజీల నివేదికలో వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నివేదికను సుప్రీంకోర్టు అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా మే 4న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని మోదీకి సమర్పించారు.

సరళీకృత ఆదాయ పన్ను బిల్లు..

రానున్న పార్లమెంటు సమావేశాల్లో సరళీకృత ఆదాయ పన్ను బిల్లును కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. గత బడ్జెట్ సమావేశాల్లో ఆదాయ పన్ను బిల్లు- 2025 పేరిట ప్రవేశపెట్టిన బిల్లును బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని 31 మంది సభ్యుల సెలక్ట్ కమిటీకి నివేదించిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుపై సంప్రదింపులు పూర్తి చేసిన సెలక్ట్ కమిటీ.. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటిరోజునే తన నివేదికను ప్రవేశపెట్టనున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. 1961 నాటి ఆదాయపన్ను చట్టం స్థానం లో ప్రవేశపెడుతున్న కొత్త బిల్లులో అనేక కాలం చెల్లిన అంశాలను తొలగించి అందరికీ అర్థమయ్యే భాషలో స్పష్టతనిచ్చే అంశాలను చేర్చనున్నట్లు తెలిపాయి.

PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



## బ్లాస్టింగ్ శబ్దంతో ఒక్కసారిగా ఉలికిపడిన ప్రజలు..

### బ్లాస్టింగ్ తో వెలువడిన దుర్వాసనతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి..



ముదిగొండ : నిత్యం లోతైన క్వారీలో జరుగుతున్న అతి లోతైన పెద్ద బ్లాస్టింగ్లతో గ్రామంలో నెర్రెలవారుతున్న ఇల్లు, గ్రానైట్ పరిశ్రమలు..ముదిగొండ గ్రామాన్ని ఇప్పటికే బ్లాస్టింగ్ లతో భారీ ఎత్తున నెర్రెలబారుతున్న ఇండ్లు..ఇలానే ఇంకా కొద్ది రోజులు బ్లాస్టింగ్లు నిర్వహిస్తే గ్రామంలో ప్రజలు అనారోగ్యానికి గురికావడమే కాక ,ఇల్లు అమాంతం కూలిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు..

## సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా అవసరం




నేలకొండపల్లి : సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా అవసరమని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో యోగా డే ను శనివారం నిర్వహించారు. విద్యార్థులు యోగా ఆసనాలు చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... యోగా అనేది ఖర్చు లేని మందు అని అన్నారు. ఇది మానసిక వికాసానికి దోహదపడుతుందని అన్నారు. శరీరం, మనస్సు మధ్య సమతుల్య సాధన కు యోగా అద్భుతంగా తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. పలు చోట్ల జరిగిన యోగా కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ ను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్



నేలకొండపల్లి : స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరియు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ ను పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు అవసరమైన పరికరాల గురించి ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి. హెచ్. శివ. ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్.మంగ్ల పాల్గొన్నారు.



## కొత్తగా మిడిల్ పోల్స్ ఏర్పాటు

కూసుమంచి : జీళ్ళచెరువు గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని వివిధ ప్రాంతాలలో స్తంభాలు దూరంగా ఉన్నవాటి మధ్యలో తీగల కిందికి రావడం మరియు ఇళ్ళ మీద నుండి ఉన్నటువంటి తీగలు తొలగించి వేరే మార్గంలో స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది విద్యుత్ శాఖ డీఈ సిహెచ్ నాగేశ్వరరావు, ఏడీఏ కోక్యానాయక్, ఏఈ అశోక్, లైన్ మెన్ కమళాకర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, తమ్మరబోయిన లక్ష్మయ్య

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కొత్తగా మిడిల్ పోల్స్ ఏర్పాటు



నేలకొండపల్లి : విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న మిడిల్ పోల్స్ చెన్నారం గ్రామంలో జరిగిన విద్యుత్ లైన్ల సర్వే కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ డి ఈ చింతమల్ల నాగేశ్వరరావు, మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో విద్యుత్. తీగలకు చెట్లు కొమ్మలు మరియు డ్యామేజ్ ఉన్న చోట తీగలు తెగిపోయే ఆస్కారం ఉన్నచోట స్తంభం స్తంభంకు దూరంగా ఉండి అయి కింద ఉండటం వలన వాటి మధ్యలో మిల్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది. తీగలు డ్యామేజీ ఉన్నచోట తీగలను మార్చుట జరుగుతుంది వర్షాకాలంలో విద్యుత్ అంతరాయం లేకుండా అందించటమే లక్ష్యంగా విద్యుత్ శాఖ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ సిహెచ్ నాగేశ్వరరావు, ఏడీఏ కోక్యానాయక్, ఏఈ నారాయణ రావు, ఎల్ ఐ గోవిందరావు, ఆన్లైన్ లు సాయి

## , కల్లూరు లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



కల్లూరు : కల్లూరు పట్టణం ప్రభుత్వ కళాశాల గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం ఆవరణలో కల్లూరు వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది ఈ సందర్భంగా కల్లూరు మండలం విద్యాశాఖ అధికారి ఎంఈఓ పత్తిపాటి నివేదిత మాట్లాడుతూ యోగాను మన దేశ ప్రధాని మోదీ ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తూ 2014 జూన్ 21న వన్ నేషన్ వన్ హెల్త్ అనే నినాదంతో అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించడం జరిగింది అన్నారు ఈ సందర్భంగా కల్లూరు పట్టణ వాసులు విద్యార్థులు కల్లూరు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో కల్లూరు షుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్ హరినాథ్ కల్లూరు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ మేకల కృష్ణ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# అభివృద్ధి... సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంత్రి పొంగులేటి..

నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట

బయ్యారం : బయ్యారం : పేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి... సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు గ్రామంలో రూ. 3. కోట్ల ఐదు లక్షలతో హాస్టల్ భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సాకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని అన్నారు. మొదటి విడతలో ప్రతీ నియోజకవర్గానికి 3500, ఇల్లందు నియోజకవర్గం గిరిజన ప్రాంతం అవ్వడంతో మరో వెయ్యి ఇండ్లు అధికంగా ఇచ్చినట్లు తెలిపారు. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం, రైతు రుణమాఫీ , రైతు బీమా, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపులు నిర్వహణ, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అందులో భాగంగానే చేయడం జరిగిందని అన్నారు.



## పాత్రికేయులు బాబురావు పరామర్శించిన మట్టా



కల్లూరు : కల్లూరు మన తెలంగాణ పాత్రికేయుడు ఉబ్బన బాబురావును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శనివారం పరామర్శించారు ఇటీవల ఉబ్బన బాబురావు ద్విచక్ర వాహనం పై వెళ్తూ కల్లూరు పట్టణంలో జాతీయ రహదారిపై ప్రమాదానికి గురయ్యారు ఈ ప్రమాదంలో బాబురావు కుడి కాలుకు తీవ్ర గాయం అయింది దీంతో బాబురావును కల్లూరు అంబేద్కర్ నగర్ లో ఆయన స్వగృహంలో డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజా సమస్యలపై తన వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు కల్లూరు మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు కల్లూరు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగ కల్లూరు బీసీ సెల్ అధ్యక్షులు లింగబోయిన పుల్లారావు ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు తురావలి కాంగ్రెస్ మండల నాయకులు కె.వి.ఆర్ తక్కెళ్ళ పాటి దుర్గ ప్రసాద్ కృష్ణారెడ్డి బత్తుల రాము మాజీ ఎంపీటీసీ దామల రాజు మట్టా రామకృష్ణ బైర్ల కాంతారావు జంగం నరసింహారావు పరిమి భరత్ పొన్నూరు వెంకటేశ్వరరావు వేము దినకర్ మాధవి ఆసుపత్రి కరస్పాండెంట్ దాసరి విజయ్ కుమార్ కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మన్యంలో విరగ్గాసిన కాఫీ

### ఈ ఏడాది 45 రోజులు ముందుగానే గింజ దశ

### ముందస్తు వర్షాలతో మేలు

### ఈ ఏడాది అధిక దిగుబడిపై రైతుల ఆశలు



నాణ్యమైన ఆర్గానిక్ కాఫీ పంటగా అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించిన మన్యం కాఫీ తోటలకు ఈ ఏడాది అధిక వర్షాలు, వాతావరణ పరిస్థితులు అనుకూలించాయి. ఎన్నడూలేని రీతిలో 45 రోజుల ముందుగానే ఈ తోటలు పిందెలతో కళకళలాడుతున్నాయి. ఈ ఏడాది మార్చి నుంచి కురిసిన వర్షాలు అనుకూలించడంతో కాఫీ మొక్కలు విరగ్గాశాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో ప్రస్తుతం ఏజెన్సీ వ్యాప్తంగా 1.55 లక్షల ఎకరాల్లో కాఫీ తోటలు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ ఏడాది కూడా మంచి దిగుబడి వస్తుందని రైతులు ఆశతో ఉన్నారు. – సాక్షి, పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

పోటా పోటీగా కొనుగోళ్లు

ఇక గత ఏడాది 1.48 లక్షల ఎకరాల్లో సుమారు 17 వేల మెట్రిక్ టన్నుల కాఫీ గింజల దిగుబడి వచ్చింది. జీసీసీతో పాటు ప్రైవేట్ సంస్థలు పోటాపోటీగా దీనిని కొనుగోలు చేశాయి. గిరిజన రైతులంతా కిలో పాచ్మెంట్ కాఫీ గింజలను రూ.450 ధరకు అమ్ముకున్నారు. బెంగళూరు మార్కెట్లో కిలో రూ.550 ధరతో వ్యాపారం జరిగింది. ప్రతీ రైతు ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.70వేల వరకు ఆదాయం పొందారు. ఈ ఏడాది అదనంగా మరో ఏడువేల ఎకరాల కొత్త తోటలకు తొలిసారిగా కాపు వచ్చింది. సుమారు 19 వేల టన్నుల వరకు దిగుబడి పెరిగే పరిస్థితులు ఉన్నాయి. కాపు అధికంగా ఉండడంతో గిరిజన రైతులంతా సంతోషం వ్యక్తంచేస్తున్నారు.


ఈసారి దిగుబడి ఎక్కువగా ఉండొచ్చు

ఈసారి కాఫీ తోటలకు అధిక వర్షాలు ఎంతో మేలుచేశాయి. గింజ దశ ముందుగానే రావడంతో పాటు కాపు కూడా అధికంగానే ఉంది. ఈ ఏడాది కొత్త తోటలకు కూడా తొలిసారిగా కాపు వచ్చింది. గత ఏడాది కన్నా దిగుబడి అధికంగా ఉండొచ్చని భావిస్తున్నాం. – పాలికి లక్కు, కాఫీ రైతుల సంక్షేమ సంఘం, పాడేరు

**బాగా ముందుగానే కాపు**

జూన్లోనే కాఫీ మొక్కలకు పిందె ఏర్పడటం తొలిసారిగా చూస్తున్నాం. సాధారణంగా ఆగస్టులో గింజ దశ ఏర్పడేది. అయితే, ఈ ఏడాది కాఫీ పూలు కూడా ముందుగానే వికసించాయి. అధిక వర్షాలు కాఫీతోటలకు మేలుచేశాయి. దిగుబడి, ధర బాగుంటే మేలు జరుగుతుంది. – గోరపల్లి నారాయణమ్మ, మహిళా కాఫీ రైతు, బరిసింగి, పాడేరు మండలం

## ఇస్ఫహాన్ అణుకేంద్రంపై దాడి



టెల్అవీవ్/టెహ్రాన్: ఇరాన్పై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస(ఐడీఎఫ్) శనివారం ముప్పేట దాడులు చేసింది. ఇస్ఫహాన్ అణ్వాయుధ కేంద్రంలోని రెండు సెంట్రీఫ్యూజ్ యూనిట్లను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటించగా.. దీన్ని అంతర్జాతీయ అణు శక్తి సంస్థ(ఐఏఈఏ) నిర్ధారించింది. "సెంట్రీఫ్యూజ్ యూనిట్లపై దాడికి 150 బాంబులు/డ్రోన్లు/క్షిపణులను వినియోగించాం. ఆ యూనిట్లను పూర్తిస్థాయిలో ధ్వంసం చేశాం" అని ఐడీఎఫ్ ప్రకటించింది. ఇరాన్ అణు కార్యక్రమాలతోపాటు.. ఆ దేశ అణు శాస్త్రవేత్తలు, మిలటరీ అధికారులను ఇజ్రాయెల్ టార్గెట్గా చేసుకుంది. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నిర్వహించిన దాడుల్లో ఇద్దరు అణుశాస్త్రవేత్తలు, ముగ్గురు మిలటరీ అధికారులు, ఒక మాజీ అధికారిని మట్టుబెట్టినట్లు తెలిపింది. ఇరాన్ వ్యాప్తంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగగా.. టెహ్రాన్, తబ్రీజ్, ఖోమ్ ప్రాంతాల్లోని గగనతల రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ తెలిపింది. ఖోమ్ నగరంలో పౌర ఆవాసాలపై బాంబులు పడడంతో.. 16 ఏళ్ల బాలుడు, మరో వ్యక్తి చనిపోయారని ఇరాన్ వార్తాసంస్థలు పేర్కొన్నాయి. ఇరాక్-ఇరాన్ సరిహద్దుల్లోని అహ్వాజ్ నగరం దాకా ఇజ్రాయెల్ వైమానిక దళం చేరుకుందని సబ్రీన్ వార్తాసంస్థ నివేదించింది.

శాస్త్రవేత్తలే టార్గెట్

ఐడీఎఫ్ శనివారం నాటి దాడుల్లో ఐఆర్జీసీ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మాజీ చీఫ్ హుస్సేన్ తైబ్ చనిపోయారని ఐడీఎఫ్ వెల్లడించింది. ఐఆర్జీసీకి చెందిన డ్రోన్ల యూనిట్ డివిజన్ కమాండర్ ఆమిన్ పోర్జొడాకీని మట్టుబెట్టినట్లు ప్రకటించింది. ఇరాన్ ఖుద్స్ ఫోర్స్లోని పాలస్తీనా కార్ప్స్ కమాండర్ సయీద్ ఇజాదీని ఖోమ్ నగరంలోని ఓ అపార్ట్మెంట్లో మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ ప్రకటించారు. అక్టోబరు 7న ఇజ్రాయెల్పై హమాస్ జరిపిన దాడికి ఈయనే నిధులు సమకూర్చారని కాట్జ్ ఆరోపించారు. ఖుద్స్ ఫోర్స్కు చెందిన వెపన్స్ ట్రాన్స్ఫర్ యూనిట్(190) కమాండర్ బహ్నామ్ షహర్యారీ కూడా తాజా దాడుల్లో హతమైనట్లు ఐడీఎఫ్ వివరించింది. అణుశాస్త్రవేత్త ఇసార్ తబతాబాయి కషే ఇంటిపై జరిపిన డ్రోన్ దాడిలో కషే, ఆయన భార్య చనిపోయినట్లు వివరించింది. టెహ్రాన్లో జరిపిన దాడిలో బాలిస్టిక్ క్షిపణి నిపుణుడు, న్యూక్లియర్ శాస్త్రవేత్త సయ్యద్ అస్గర్ హతమైనట్లు తెలిపింది.

### ఇరాన్కు ఆ ఉద్దేశం లేదు: పుతిన్

ఇరాన్కు అణ్వాయుధాలను సంపాదించే ఉద్దేశం లేదని రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ పునరుద్ఘాటించారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్కు పదేపదే చెబుతున్నానని వివరించారు. ఇజ్రాయెల్కు ఏమైనా ఆందోళనలు ఉంటే.. వాటిని పరిష్కరించుకోవాలని, దానికి ఓ మార్గం ఉందని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఇరాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీ శుక్రవారం తన వారసులను ప్రకటించినట్లు 'న్యూయార్క్ టైమ్స్' ఓ కథనాన్ని ప్రచురించింది. శుక్రవారం ప్రార్థనల తర్వాత ఆయన మూడు పేర్లను ప్రతిపాదించినట్లు తెలిపింది.

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా ఆరు స్టెల్త్ బీ-2 బాంబర్ విమానాలను ఆ ప్రాంతానికి పంపిస్తోంది. ఇదిలా ఉండగా, ఉత్తర ఇరాన్లోని సెమ్నాన్లో శనివారం 5.1తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ ప్రాంతంలో ఇరాన్ క్షిపణి కాంప్లెక్స్ ఉన్నట్లు సమాచారం. దీంతో, ఇక్కడ ఇరాన్ అణుపరీక్షలు జరిపి ఉంటుందని, అందుకే భూప్రకంపనలు వచ్చాయన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

శ్రీలంక, నేపాలీలనూ.. వెనక్కి రప్పిస్తున్న భారత్

ఇరాన్లో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి రప్పించేందుకు భారత సర్కారు 'ఆపరేషన్ సింధు'ను ప్రారంభించిన విషయం తెలిసిందే..! ఈ ఆపరేషన్లో భాగంగా సోమవారం 256 మంది భారతీయులు న్యూఢిల్లీకి చేరుకోగా.. ఇప్పటి వరకు 827 మందిని వెనక్కి రప్పించామని విదేశాంగ శాఖ వెల్లడించింది. ఆదివారం నుంచి ఇరాన్లోని శ్రీలంక, నేపాల్ జాతీయులను కూడా వెనక్కి రప్పించనున్నట్లు ప్రకటించింది. ఆయా దేశాల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది.

## ఇజ్రాయెల్- ఇరాన్ ఉద్రిక్తతపై స్పందించిన సోనియా గాంధీ..



**న్యూఢిల్లీ,:** ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ స్పందించారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని ఆమె ఖండించారు. మోడీ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ మౌనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇది గొంతు కోల్పోవడం కాదు.. విలువల సర్పణ" అని ఆమె పేర్కొన్నారు. భారత్ చారిత్రక నైతిక స్థైర్యాన్ని కోల్పోయిందని.. మానవ హక్కుల ఉల్లంఘనలపై మౌనం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మానవతా బాధ్యతను గుర్తు చేశారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వ్యాసం రాశారు. దాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. ఇరాన్ భారతదేశానికి మిత్ర దేశమని, ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ బాగానే ఉన్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరాన్- భారత్ మధ్య స్నేహానికి ఉదాహరణగా.. 1994 నాటి జమ్మూ కశ్మీర్ సమస్యను గుర్తు చేశారు. 1994లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌లో కశ్మీర్ అంశంపై భారతదేశాన్ని విమర్శించే తీర్మానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని నిరోధించడంలో ఇరాన్ సహాయపడిందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భారత్- ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్నాయని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితిలో.. శాంతి, సంభాషణల వారధిగా మారడానికి భారతదేశానికి దౌత్య శక్తి, నైతిక బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వియుక్త సూత్రం కాదని, పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న.. పౌరులందరి భద్రతకు సంబంధించిన విషయం అని స్పష్టం చేశారు. వారి భద్రతను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం విదేశీ దౌత్యంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై హమాస్ జరిపిన దాడిని సోనియా గాంధీ ఖండించారు. హమాస్ పై ఇజ్రాయెల్ జరిపిన ప్రతీకారం.. భయంకరమైనదిగా, అసమానమైనదిగా అభివర్ణించారు. ఈ దాడిలో ఎన్నో ఇళ్ళు, కుటుంబాలు, ఆసుపత్రులు నాశనమయ్యాయని.. 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇంత భయంకరమైన దాడిని చూసి కూడా భారత్ మౌనంగా ఉండట కూడదన్నారు. ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధంలో భారత్ కల్పించుకోకపోవడాన్ని ఆమె విలువ లొంగుబాటుగా ఉన్నదని విమర్శించారు. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను అనుసరించాలని ఆమె సూచించారు.

## అసెంబ్లీ ఎన్నికలకు ముందు



## సీఎం నితీశ్ కుమార్ కీలక నిర్ణయం.. ట్రిపులైన పెన్షన్లు!

**న్యూఢిల్లీ,:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంది. మరికొన్ని నెలల్లో ఎన్నికలు వస్తుండటంతో.. ప్రజలను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీలు ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. బీహార్‌లోని వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు అందించే పింఛను సొమ్మును పెంచేశారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.400 పెన్షన్ మొత్తాన్ని దాదాపు ట్రిపుల్ చేసి.. రూ.1,100లకు పెంచుతున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. అయితే, పెంచిన పెన్షన్లు జులై 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. దీనివల్ల కోటి మందికి పైగా లబ్ధిదారులకు పింఛన్లు అందుతాయి. సామాజిక భద్రతా పింఛన్ పథకం కింద వృద్ధులు, వికలాంగులు, వితంతువులైన మహిళలు అందరికీ ఇకపై రూ.1,100 మా ప్రభుత్వం అందించనుంది అని ప్రకటించారు. ఈ విషయం మీకు తెలియజేస్తున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది.. జులై 1 నుంచి లబ్ధిదారులకు ఈ మొత్తం పెన్షన్ పంపిణీ చేయనున్నామని తేల్చి చెప్పారు. అదే నెల 10వ తేదీ వరకు అందరికీ అందించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని సీఎం నితీశ్ కుమార్ పేర్కొన్నారు. కాగా, బీహార్ రాష్ట్రంలోని వృద్ధులు సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకే మా ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది అని రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తెలిపారు. ఆ దిశగా తాము కృషి చేస్తున్నాం అని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా రాసుకొచ్చారు. ఇదిలాఉండగా.. ఈ ఏడాది చివర్లో బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించేందుకు జనతాదళ్ (యూనైటెడ్), ఎన్డీయే, ఆర్జేడీ తీవ్ర ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఈ క్రమంలోనే నితీశ్ కుమార్ తన ఎన్నికల వ్యూహాన్ని అమల్లోకి తీసుకొచ్చారు.



## పాక్ నీటి కొరతకు సిద్ధంగా ఉండాలి.. సింధూ జలాలపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,:** సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఈ ఒప్పంద నిబంధనలను పదేపదే ఉల్లంఘించిందని ఆయన మండిపడ్డారు. ఇన్నాళ్లూ దాయాది అన్యాయంగా భారత నీటిని వాడుక చేసిందని, ఇకపై ఆ దేశం నీటి కొరతకు ఎదురుకావాల్సిందేనని హెచ్చరించారు. ఒక జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. అంతర్జాతీయ ఒప్పందాలను తులతూలకుండా రద్దు చేయలేమని, కానీ సింధూ ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు మాత్రం భారత్‌కు ఉంది. అదే చేశామని అని వివరించారు. 1960లో కుదిరిన ఈ ఒప్పందం శాంతి, పురోగతి లక్ష్యాలతో ఏర్పడిందని, అయితే పాకిస్థాన్ నిబంధనలు ఉల్లంఘించిన వేళ భారత నిర్ణయం తగినదేనని పేర్కొన్నారు. భారతదేశానికి హక్కుగా లభించిన నీటిని సమర్థంగా వినియోగించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. కెనాల్ నిర్మాణం ద్వారా పాకిస్థాన్‌కు వెళ్లే నీటిని రాజస్థాన్‌కు మళ్లిస్తామని, పాకిస్థాన్ అన్యాయంగా ఉపయోగించుకున్న నీటి ప్రవాహం ఇక ఆ దేశానికి అందదని అని షా చెప్పారు. పాకిస్థాన్ వ్యవసాయం, నీటి వనరులు అత్యధికంగా సింధూ నదులపై ఆధారపడిన నేపథ్యంలో, భారత్ తీసుకున్న తాజా నిర్ణయం ఆ దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేయనుంది. 80 శాతం వ్యవసాయ నీరు ఈ ఒప్పందం ద్వారానే లభించేది. పాక్ జీడీపీలో సింధూ జలాల వాటా 25 శాతమని చూస్తే, భారత్ తాజా విధానం ఆర్థికంగా ఎంతగానో ప్రభావం చూపనుందని అర్థమవుతుంది. ఈ సందర్భంగా అమిత్ షా, నియోజకవర్గాల పునర్విభజనపై కూడా మాట్లాడారు. "ఇందుకు ఎవరూ ఫిర్యాదు చేసే పరిస్థితి లేదు. సమతుల్యతతో ప్రక్రియ కొనసాగుతుంది. 2026లో తమిళనాడులో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో డీఎంకే ఈ అంశాన్ని వ్యతిరేకిస్తోంది," అని ఆయన విమర్శించారు. అలాగే, మహిళా రిజర్వేషన్ల విషయాన్ని ప్రస్తావిస్తూ, "2029లో జరగబోయే లోక్‌సభ ఎన్నికలు మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌తోనే జరగబోతున్నాయి," అని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు.

## మరో నాలుగేళ్లు రైతులకు ఇబ్బందులు తప్పవు: పెద్దిరెడ్డి

చిత్తూరు జిల్లా: జిల్లాలో మామిడి రైతుల పరిస్థితి దారుణం ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. చిత్తూరు బీవీరెడ్డి కాలనీలో పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సతీమణి నీరజను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పరామర్శించారు. అనంతరం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడూ లేని విధంగా మామిడి కాయలు కొనుగోలు చేసేందుకు ఫ్యాక్టరీ యాజమాన్యాలు ముందుకు రావడం లేదన్నారు. వైఎస్ జగన్ పాలనలో మామిడి రైతులకు మేలు జరిగింది. గత మూడేళ్లుగా కిలో మామిడి సరాసరి రూ.25 రూపాయలకు అమ్మకం చేశారు. గత ఏడాది కిలో మామిడి 27 రూపాయలుపైనే అమ్మకం చేశారు. కూటమి ప్రభుత్వం పాలనలో కిలో మూడు రూపాయలకు అమ్మకం చేద్దామన్న కొనుగోలు చేయని దుస్థితి ఏర్పడింది. చంద్రబాబు గతంలో వ్యవసాయం దండగ అన్న వ్యక్తి.. ఈరోజు రైతులకు ఏవిధం మేలు చేస్తాడు. రాష్ట్రంలో మామిడి, మిర్చి, పొగాకు, టమోటా పంటకు గిట్టుబాటు ధర కల్పించలేదు. మరో నాలుగేళ్లు రైతులకు ఈ పాలనలో ఇబ్బందులు తప్పవు" అని పెద్దిరెడ్డి అన్నారు.

రైతులకు ఏడాదిగా తీవ్ర అన్యాయం: మిథున్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు ఏడాదిగా తీవ్ర అన్యాయం [illegible] మామిడి, పాలు రైతు[illegible]దులు పడుతున్నారన్నార[illegible]లో ఎన్నడు లేని

ఓరుగల్లు నుంచి బ్రిటన్‌కు పయనం
గణపతిదేవ చక్రవర్తి మొదటి యజమాని
కాకతీయుల వారసత్వ సంపద క్వీన్ విక్టోరియా చేతికి
నాదిర్‌షా పెట్టిన పేరే కోహినూర్ (కాంతి పర్వతం)
వజ్రానికి పుట్టిల్లు కృష్ణానది తీరం కొల్లూరు

# కోహినూరు వజ్రం కాకతీయులదే!



ఖిలా వరంగల్: కాకతీయుల పాలన స్వర్ణయుగం అంటారు. ఓరుగల్లును రాజధానిగా చేసుకుని గణపతిదేవ చక్రవర్తి 1199 నుంచి 1262 వరకు సుదీర్ఘకాలం పరిపాలించాడు. కళింగ, వేంగి రాజవంశమైన తూర్పు గంగాల నుంచి 13వ శతాబ్దంలో కోహినూరు వజ్రం కాకతీయుల చెంతకు చేరింది. వారికి అత్యంత విలువైన ఆస్తులలో ఒకటిగా నిలిచింది. రాణిరుద్రమదేవి తన తండ్రి నుంచి కోహినూరును వారసత్వంగా పొందింది. ఆమె దానిని తొలుత భద్రకాళి దేవికి అలంకరణ కోసం అంకితం చేయగా.. ఆ తర్వాత కాకతీయులు ఆ వజ్రాన్ని రాజధాని పరిపాలనా భవనంలో ఉంచి తమ శక్తి ప్రతిష్టకు ప్రతీకగా ఉపయోగించారు. కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుడు క్రీస్తుశకం 1310లో ఢిల్లీ సుల్తాన్ పంపిన మాలిక్‌కాపుర్‌తో సంధి చేసుకుని అపారమైన సంపదతోపాటు కోహినూరు వజ్రాన్ని సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు, ప్రస్తుతం పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం కొల్లూరు గనులలో ఓ వితంతువుకు ఆ వజ్రం దొరికిందని, గ్రామ పెద్ద ద్వారా గణపతిదేవ చక్రవర్తి కోహినూరు వజ్రాన్ని బహుమతిగా అందుకొని మొదటి యజమాని అయ్యారని ఓ కథనం. అతడు కాకతీయుల ఆరాధ్య దైవమైన శ్రీభద్రకాళి, తర్వాత కాకతీదేవి విగ్రహానికి నుదుటన అలంకరించి ఆర్యాధన చేశారని చరిత్ర చెబుతోంది.

### విలువైన వజ్రం..

ప్రపంచంలోనే విలువైన వజ్రాల్లో కోహినూరు ఒకటి. కోహినూరు వజ్రం కోసం చరిత్రలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. కోహినూరు వజ్రం చరిత్ర చుట్టూ కూడా ఎన్నో వివాదాలు ఉన్నాయి. అయితే, భారత్‌లోని తెలుగు నేలపై దొరికిన ఈ వజ్రం ఎన్నో రాజవంశాల చేతులు మారింది. చివరకు భారత్ నుంచి బ్రిటన్ చేరుకుంది. అక్కడి రాజకుటుంబానికి వారసత్వ సంపదగా మారింది. కోహినూరు వజ్రాన్ని తిరిగి భారత్‌కు అప్పగించాలని భారత ప్రభుత్వం గట్టిగా డిమాండ్ చేసింది. అలాంటి కోహినూరు వజ్రం తెలుగు నేలపై ఎక్కడ దొరికింది, ఇది బ్రిటన్ ఎలా చేరింది వంటి వివరాలను ఒకసారి తెలుసుకుందాం..!

### తెలుగు నేలపై ..

వివాదాస్పద చరిత్ర కలిగిన కోహినూరు వజ్రం మూలాలు మిస్టరీగానే ఉన్నాయి. కోహినూరు వజ్రం సృష్టి.. దాని ప్రారంభ చరిత్ర చుట్టూ అనేక కథనాలు ఉన్నాయి. కోహినూరు అనేది పర్షియన్ పదం.. భాషా పరంగా కోహ్-ఇ-నూర్ అని రాయబడింది. దాని అర్థం కాంతి పర్వతం. కాకతీయ చక్రవర్తి గణపతిదేవుడికి ఆంధ్రప్రదేశ్‌లోని నేటి గుంటూరు జిల్లా కొల్లూరు గనిలో లభించిన కోహినూర్ వజ్రం బహుమతిగా లభించింది.

### కాకతీయుల నుంచి ఖిల్జీ చేతికి..

చాలా మంది చరిత్రకారుల ప్రకారం కోహినూర్ వజ్రం కాకతీయ రాజవంశం పాలనలో కాకతీయుల ఆరాధ్యదైవమైన కాకతీమాత దేవతకు కన్నుగా ప్రతిష్టించబడింది. 14వ శతాబ్దం ప్రారంభంలో టర్కిక్ ఖిల్జీ రాజవంశం సైన్యం దోపిడీ కోసం దక్షిణ భారతదేశ రాజ్యాలపై దాడి చేయడం ప్రారంభించింది. 1310లో అల్లావుద్దీన్ ఖిల్జీ తన జనరల్ మాలిక్ కాపుర్ వరంగల్‌పై దాడి చేయగా.. ప్రతాపరుద్రుడు అపార సంపదతోపాటు కోహినూరు వజ్రాన్ని అప్పగించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు.

### దీనికి మరో కథనం ..

ప్రతాపరుద్రుడి పాలనలో కోహినూరు వజ్రం గోల్కొండ కోటలో ఉండేది. అయితే కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుడు క్రీస్తుశకం 1310లో ఢిల్లీ సుల్తాన్ అల్లావుద్దీన్ ఖిల్జీ పంపిన మాలిక్ కాపుర్‌తో సంధి చేసుకుని అపారమైన సంపదతోపాటు కోహినూర్ వజ్రాన్ని వారికి సమర్పించారు. అయితే ఆతర్వాత కోహినూరు వజ్రం .. ఒక రాజవంశం నుంచి మరొక రాజవంశానికి చేరి చివరకు మొఘల్‌లకు చేరింది. అక్కడ నుంచి వజ్రం ఎలా చేతులు మారిందనేది చాలా స్పష్టంగా ఉంది. అలా ఢిల్లీ చేరిన వజ్రం పలు రాజవంశాల చేతులు మారుతూ ఇబ్రహీం లోడి చేతికి చేరింది. మొదటి పానిపట్టు యుద్ధంలో మొఘల్ రాజవంశ స్థాపకుడైన బాబర్ చేతిలో ఇబ్రహీంలోడి ఓటమి పాలై మరణించిన తర్వాత మొదటి మొఘల్ పాలకుడు బాబర్ కోహినూరును స్వాదీనం చేసుకున్నాడు. కోహినూరు వజ్రం సింహాసనం పైభాగంలో మెరిసే రత్నపు నెమలి తలపై ఉంచారు.

### మొఘల్ నుంచి పర్షియన్ చేతికి..

1739లో పర్షియన్ పాలకుడు నాదిర్‌షా మొఘల్ సామ్రాజ్యంపై దండెత్తి ..వారిని ఓడించాడు. అప్పుడు ఢిల్లీని దోచుకున్నాడు. ఢిల్లీ సుల్తానులు, మొఘల్ చక్రవర్తులు శతాబ్దాలుగా పోగు చేసిన అపారమైన సంపదను తన వశం చేసుకున్నాడు. తనతో కోహినూరు వజ్రాన్ని కూడా తీసుకువెళ్లాడు. నాదిర్‌షా ఆవజ్రాన్ని చూడగానే .. కోహ్-ఇ-నూర్ అని నామకరణం చేశారు. అప్పటి నుంచి ఆ వజ్రానికి కోహినూరు అనే పేరు వచ్చింది.

### అఫ్గాన్ నుంచి సిక్కుపాలకులు..

నాదిర్‌షా నుంచి కోహినూరు వజ్రం అహ్మద్ ఖాన్ అబ్దాలీతో ప్రస్తుత అఫ్గానిస్తాన్ (1747-1856)లోని దుర్రానీ రాజు చేతికి చేరుకుంది. అతను షా యొక్క కమాండర్. అనంతరం పర్షియన్లతో విడిపోయాడు. తన అదీనంలో ఉన్న కోహినూర్‌తో అతను 1747తో అఫ్గాన్‌ప్రజలందరికీ పాలకుడిగా పట్టాభిషిక్తుడయ్యాడు. అహ్మద్ షా అబ్దాలీ పేరును స్వీకరించాడు. అతను 1747లో మొదటి ఆధునిక అఫ్ఘన్ రాజ్యాన్ని స్థాపించాడు. వజ్రం దాదాపు ఏడు దశాబ్దాల పాటు అక్కడే ఉంది. 1813లో అబ్దాలీ బహిష్కరించబడిన వారసుడు షా షుజా.. ఆశ్రయం కోసం కోహినూరును సిక్కు పాలకుడు మహారాజా రంజిత్‌సింగ్‌కు అప్పగించారు. దీంతో కోహినూరు వజ్రం భారత దేశానికి తిరిగి వచ్చింది. ఈ సమయంలోనే కోహినూరు వజ్రం అంచనా విలువ బ్రిటిష్ వారిని ఆకర్షించింది. 1849లో రెండో ఆంగ్లో సిక్కు యుద్ధంలో సిక్కు ఓటమి తర్వాత రంజిత్‌సింగ్ వారసుడు దులీప్ సింగ్ యుద్ధ ఒప్పందంలో భాగంగా కోహినూరును బ్రిటిష్ వారికి అప్పగించారు.

### 1851లో లండన్‌కు..

కోహినూర్ సిక్కుల చేతి నుంచి బ్రిటిష్ చేతిలోకి వెళ్లింది. 1851లో కోహినూరు లండన్‌లోని గ్రేట్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనకు ఉంచారు. ఆ ప్రదర్శన తర్వాత దాని రూపాన్ని మెరుగుపరచడానికి రాయిని కత్తిరించి పాలిష్ చేశారు. కోహినూరును కత్తిరించి పాలిష్ చేసిన తర్వాత అది కిరీట ఆభరణాల్లో భాగమైంది. క్వీన్ విక్టోరియా దీనిని గౌన్‌కు కుడివైపున బ్రోచ్‌గా (వజ్రం) ధరించారు. ఆతర్వాత సంవత్సరంలో కోహినూరు వజ్రం.. రాజకుటుంబీకుల కిరీటాల్లో కూడా కనిపించింది. ఈ వజ్రాన్ని రాజకుటుంబం తమ ఇంటి పెద్ద కోడలికి వారసత్వంగా అందజేశారు. ప్రపంచంలో అత్యంత విలువైన కోహినూరు వజ్రాన్ని తిరిగి ఇవ్వాల్సిందిగా బ్రిటన్‌ను భారత ప్రభుత్వం చాలాసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం కనిపించలేదని చరిత్ర చెబుతోంది.

# విధ్వంసకర క్లస్టర్ బాంబు



యుద్ధం మొదలైనప్పటి నుంచి తమపై క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి విధ్వంసం సృష్టించిన ఇరాన్ ఇప్పుడు ఏకంగా క్లస్టర్ బాంబులను ప్రయోగిస్తూ దారుణాలకు ఒడిగడుతోందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఎన్నో దేశాలు నిషేధం విధించిన క్లస్టర్ బాంబులను ఇరాన్ ఉద్దేశపూర్వకంగా భారీ పౌరనష్టం జరగాలని తమపై ప్రయోగిస్తోందని ఇజ్రాయెల్ శుక్రవారం ప్రకటించింది. గత వారం రోజులుగా కొనసాగుతున్న సమరంలో ఇరాన్ క్లస్టర్ బాంబులను వినియోగించడం ఇదే తొలిసారి అని తెలుస్తోంది. దీంతో డజన్లకొద్దీ దేశాల నుంచి నిషేధాన్ని ఎదు ర్కొంటున్న క్లస్టర్ బాంబులపై చర్చ మొదలైంది.

### ప్రత్యేకతలేంటి?

ఏదైనా బాంబును జారవిడిస్తే అది ఒకేసారి పూర్తిగా పేలిపోతుంది. మొత్తం మందుగుండు అయిపోతుంది. కానీ క్లస్టర్ బాంబు అలా కాదు. అందులో గోళాకృతిలో చిన్న చిన్న బాంబులుంటాయి. వాటిని మోస్తున్న కస్టర్ బాంబు వార్‌హెడ్‌ను ప్రయో గించాక లక్ష్యాన్ని ఢీకొట్టడానికి కొంతదూరంలో అంటే గాల్లోనే అది పేలిపోతుంది. దాంతో అందులోని గోళాకార చిన్నపాటి బాంబులన్నీ చెల్లాచెదురు గా నలుదిక్కులా పడి పేలిపోతాయి. దీంతో వినాశనం విస్తృతస్థాయిలో ఉంటుంది. జన సమూహంపై ఈ బాంబు పడితే ఈ చిన్న బాంబులు సృష్టించే విధ్వంసం అంతాఇంతా కాదు. ఇష్టమొచ్చినట్లు అన్ని వైపులకు దూసుకెళ్లడంతో నలుచెరుగులా ఉన్న వారంతా తీవ్రస్థాయిలో లేదా మధ్యస్థాయిలో గాయపడటం ఖాయం. ఇంతటి ప్రమాదకర బాంబు కావడంతోనే చాలా దేశాలు ఈ క్లస్టర్ బాంబు వినియోగానికి దూరంగా ఉండిపోయాయి. ఇంట్లో కొంత ఎత్తు నుంచి ఒక గాజుముక్కను నేలపై పడేస్తే అది ముక్కలుచెక్కలై ఎలాగైతే గది మొత్తం పరుచుకుంటుందో ఈ క్లస్టర్ బాంబులోని పేలని ముక్కలు పరిసరాల్లోకి దూసు కెళ్లి దారుణ నష్టానికి కారణమవుతాయి. శుక్రవారం ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రయోగించిన ఒక క్లస్టర్ బాంబు ఆకాశంలో ఏడు కిలోమీటర్ల ఎత్తులో పేలిపోయి పెద్దసంఖ్యలో చిన్నబాంబులుగా మారి 8 కిలో మీటర్ల పరిధిలో వేర్వేరుచోట్ల బద్ధలయ్యాయి. బా లిస్టిక్ క్షిపణితో పోలిస్తే ఈ బాంబు తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఇజ్రాయెల్ సైనికాధికారిది టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్' వార్తాసంస్థతో చెప్పారు.

### పొంచి ఉన్న మరో ప్రమాదం

క్లస్టర్ బాంబు పేలాక అంతటా పడిపోయే చిన్న బాంబులు అన్నీ అదే సమయంలో పేలకపోవచ్చు. పేలని ఆ కొన్నింటిని నిర్వీర్యమైనట్లు భావించకూడదు. అవి కొంతకాలం తర్వాత పేలుతాయి. అంటే యుద్ధక్షేత్రంలో ఈ క్లస్టర్ బాంబును ప్రయోగిస్తే ఆ తర్వాతకూడా అక్కడికి జవాన్లు వెళ్లాలంటే జంకాల్సిందే. ఎక్కడ పడిన బాంబు ఎప్పుడు పేలుతుందో ఎవరూ ఊహించలేరు. 2008లో వందకుపైగా దేశాలు ఐక్యరాజ్యసమితి సారథ్యంలో ఈ బాంబు వినియోగంపై నిషేధాన్ని అమల్లోకి తెచ్చాయి. 111 దేశాలు, 12 ఇతర సంస్థలు ఈ ఒప్పందంపై సంతకాలుచేశాయి. క్లస్టర్ బాంబుల ఉత్పత్తి, నిల్వ, రవాణా, వినియోగంపై నిషేధం విధించారు. అయితే ఆనాడు ఇరాన్, ఇజ్రాయెల్, రష్యా, ఉక్రెయిన్, అమెరికా ఈ ఒడంబడికకు కట్టుబడతామని ప్రకటించలేదు. ఈ లెక్కన అమెరికా సైతం ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో దిగితే ఈ బాంబులను ఉపయోగించే వీలుంది. లేదంటే పరోక్షంగా ఇజ్రాయెల్‌కు సరఫరా చేసే అవకాశముంది. చాన్నాళ్ల క్రితం సిరియాను ఏలిన బషర్ అల్ అసద్ ప్రభుత్వం సైతం తాము అంటే గిట్టనివారిపై వీటిని విపరీతంగా వాడిందని ఆరోపణలున్నాయి. అఫ్గాన్‌లో అమెరికా సైతం ఇదే బాటలో పయనించిందని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. 2006 లెబనాన్ యుద్ధంలో ఇజ్రాయెల్ ఏకంగా 40 లక్షల క్లస్టర్ బాంబులను ప్రయోగించిందని ఐక్యరాజ్యసమితి గతంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. 19 ఏళ్ల క్రితం ప్రయోగించిన క్లస్టర్ బాంబుల్లో కొన్ని ఇప్పటికీ పేలుతూ లెబనాన్ పౌరుల ప్రాణాలు హరిస్తున్నాయని స్థానిక మీడియా గతంలో ఆరోపించింది.

### రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలోనూ...

ఆనాడు ఒప్పందంలో భాగస్వామిగా లేని రష్యా నెలలతరబడి కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధంలో దానిపై విచ్చలవిడిగా వాడుతోందని తెలుస్తోంది. దీంతో రష్యాతో పోరాటంచేస్తున్న ఉక్రెయిన్‌కు తమ వద్ద పేరుకుపోయిన లక్షలాది క్లస్టర్ బాంబులను సరఫరాచేయాలని అమెరికా భావిస్తోంది. సమరసమయంలో పేలితే అది యుద్ధనీతిగా భావించవచ్చు. కానీ యుద్ధం ముగిశాక కూడా పేలుతూ ఇవి ఒకరకంగా పౌరహక్కులను కాలరాస్తున్నా యని మానవహక్కులసంఘాలు సైతం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి.

# ఎయిరిండియా రద్దుల పద్దు!




చూడబోతే ఎయిరిండియాకు కష్టాలన్నీ ఒక్కసారే కట్టగట్టుకుని వచ్చినట్టున్నాయి. ఈ నెల 12న గుజరాత్‌లో జరిగిన దురదృష్ట ఘటనలో 272 మంది మరణించిన తర్వాత ఎయిరిండియా విమానాలు ఎక్కాలన్నా, ప్రత్యేకించి ప్రమాదం సంభవించిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ రకం విమానాల్లో ప్రయాణించాలన్నా చాలామంది భయపడుతున్నారు. అందుకు తగినట్టే ఆ సంస్థ అంతర్జాతీయ, దేశీయ మార్గాల్లో వినియోగించే దాదాపు 90 విమాన సర్వీసుల్ని అంచెలంచెలుగా రద్దుచేస్తూ పోతోంది. శుక్రవారం కూడా ఎనిమిది విమానాలు రద్దయ్యాయి. నిర్వహణాపరమైన, సాంకేతికమైన సమస్యల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సంస్థ చెబుతోంది. వీటికితోడు పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇరాన్ గగనతలాన్ని మూసివేయటం వంటివి కూడా విమాన సర్వీసుల రద్దుకు దోహదపడ్డాయి. జూలై రెండో వారం వరకూ అంతర్జాతీయ విమాన సర్వీసులు 15 శాతంమేర తగ్గించనున్నామని ఎయిరిండియా ప్రకటించింది. ప్రయాణికులు కూడా ఏమంత భరోసాతో లేరు. అసలు విమానయానమే వద్దనుకున్నవారు కొందరైతే, బోయింగ్ విమానాలు ఎక్కరాదని మరికొందరు నిర్ణయించుకుని ప్రయాణాలు రద్దుచేసుకున్నారు. విమానయాన సంస్థలను నియంత్రించే పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) ఎయిరిండియా విమానాల్లో భద్రతకు సంబంధించిన ప్రధాన లోపాలేమీ లేవని, కేవలం నిర్వహణాపరమైన సమస్యలే ఉన్నాయని చెబుతోంది. భిన్న విభాగాల మధ్య సమన్వయం అవసరమవుతుందని సలహా ఇచ్చింది. ఎక్కడ ఏ చిన్న లోపాన్ని గమనించినా దాన్ని నమోదు చేయటం, వెనువెంటనే సరిదిద్దటం వంటివి జరగాలని సూచించింది. ఎయిర్‌లైన్స్ సంస్థలకు రేటింగ్ ఇచ్చే అంతర్జాతీయ స్వతంత్ర ఆన్‌లైన్ సంస్థ పరిశీలనలో ఇండిగో, ఆకాశ సంస్థలు ఏడు అంశాల్లో ఆరు పాయింట్లు సాధించాయి. స్పైస్ జెట్ ఏడుకు ఏడు పాయింట్లు పొందగా, ఎయిరిండియా కేవలం నాలుగు పాయింట్లే సాధించటం గమనించదగ్గ అంశం. ఇక బోయింగ్ డ్రీమ్‌లైనర్ భద్రతా లోపాలపై ఫిర్యాదు చేసిన ఇంజినీర్ జార్జి బార్నెట్ అనుమానాస్పద స్థితిలో నిరుడు మార్చిలో మరణించిన ఉదంతం కలవరపరుస్తుంది. ఆ సంస్థ క్వాలిటీ కంట్రోల్‌లో 32 ఏళ్లు పనిచేసిన బార్నెట్ రెండ్రోజులు విచారణకు హాజరై మూడో రోజు ఎందుకు తుపాకీతో కాల్చుకుంటాడన్నది ప్రశ్నార్థకమైంది. టాటా ఎయిర్‌లైన్స్‌గా ఉన్న సంస్థను 1953లో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జాతీయం చేసి, ఎయిరిండియాగా నామకరణం చేశారు. దేశీయ విమాన సర్వీసుల కోసం ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఆవిర్భవించింది. ఈ రెండూ పబ్లిక్ రంగ సంస్థలు కావటంతో పౌర విమానయాన రంగంలో అవి దిగ్గజ సంస్థలుగా వెలిగాయి. కానీ దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలై విమానయానంలో ప్రైవేటు సంస్థలు ప్రవేశించటం, తక్కువ ధరకే ప్రయాణికులను చేరవేసే సంప్రదాయాన్ని ప్రారంభించటంతో అంతక్రితమే నష్టాలతో ఉన్న ఆ సంస్థ మరింతగా కుంగిపోవటం మొదలైంది. అసలు విమానయాన రంగంలో ప్రైవేటును అనుమతించినప్పుడే ఎయిరిండియా నిర్వహణ[illegible]పుణులకు వదిలేయాల్సి[illegible]గాలు ప్రభుత్వం దగ్గరే ఉండటం, దానికి లోబడి సంస్థ పనిచేయాల్సి రావటంతో ఎన్నో సమస్యలు చుట్టుముట్టాయి. టాటా సన్స్ 2022లో ఎయిరిండియాను తీసుకున్నప్పుడు విమానయాన రంగాన్నే సంపూర్ణంగా మారుస్తామని ప్రకటించింది. దశాబ్దాల అసమర్థ ఉద్యోగస్వామ్యాన్ని తొలగించి, గర్వించదగిన గొప్ప సంస్థగా తీర్చిదిద్దుతామని తెలిపింది. మూడేళ్లు గడిచాయి. కానీ చెప్పుకోదగ్గ మార్పుల జాడలేదు. అలాగని ఎయిరిండియా ఏమీ చేయలేదని కాదు. సిబ్బందికి పునఃశిక్షణనిచ్చింది. వారి యూనిఫాంని మార్చింది. యాప్‌ను సరికొత్తగా తీసుకొచ్చింది. అయితే, ప్రాణం మీదికొచ్చే ప్రమాదాలు జరగలేదన్న మాటేగానీ లోపాల పరంపర గురించిన ఫిర్యాదులు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఇందులో పారిశుద్ధ్యం మొదలుకొని విరిగిపోయిన సీట్లు, నాసిరకం ఉపకరణాలు వగైరాలున్నాయి. అయినా పెద్దగా ఫలితం లేదు. ఇక అస్వస్థతగా ఉండి సెలవు పెట్టినవారిని సైతం ఒత్తిడి తెచ్చి విధినిర్వహణకు పిలిచిన సందర్భాలున్నాయని పైలెట్ల ఫిర్యాదు. ఇవన్నీ విడివిడి ఘటనలుగా కొట్టిపారేయటం కాక వాటివెనక అల్లుకునివున్న నిర్లక్ష్యాన్నీ, అలసత్వాన్నీ సకాలంలో గమనించుకుంటే పరిస్థితి మెరుగుపడేది. నిరుడు ఢిల్లీ-శాన్‌ఫ్రాన్సిస్కో సర్వీస్ విమానం ఇంజన్ వైఫల్యం కారణంగా రష్యాలో రోజుల తరబడి నిలిచిపోయింది. మరుగుదొడ్లు పనిచేయక చికాగోకు బయల్దేరిన విమానం కాసేపటికే వెనుదిరిగింది. టాటా బ్రాండ్‌కు మార్కెట్‌లో మంచి పేరుంది. వాటి ఉత్పత్తులపై వినియోగదారుల్లో విశ్వాసం ఉంది. ఎయిరిండియా దాన్ని అందుకోలేకపోయింది. నిరుడు మే నెలలో ముంబై-లండన్ సర్వీసు బోయింగ్ 787 విమానంలో తలుపు సరిగా పనిచేయటం లేదంటూ ఫిర్యాదు చేశాక, దాన్ని వెనక్కు తీసుకోవాలని తమపై తీవ్రంగా ఒత్తిడి తెచ్చారని, నిరాకరించినందుకు షోకాజ్ నోటీసులు జారీచేసి, 48 గంటలు దాటకుండా ఉద్యోగం నుంచి తొలగించారని సీనియర్ ఫ్లయిట్ అటెండెంట్లు ఇద్దరు ఈ మధ్యే ప్రధాని నరేంద్ర మోదీకి ఫిర్యాదు చేయటం గమనించదగ్గది. ప్రవర్తన సరిగా లేకపోవటం, విధి నిర్వహణ సక్రమంగా చేయక పోవటం వంటి కారణాలతోనే వారిని తొలగించామని సంస్థ సంజాయిషీ ఇస్తోంది. అంతా సవ్యంగా గడిచినంతకాలం నిర్వాహకులు తమను తాము అభినందించుకుంటూ కాలం గడుపుతారు. ఎప్పటికప్పుడు తనిఖీ చేసే నియంత్రణ వ్యవస్థ ఉంటే ఇలాంటివి చోటుచేసుకోవు. ఈ విషాద ఘటన నుంచి అయినా గుణపాఠం నే[illegible]త్యంత జాగరూకతతో మె[illegible]

# బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



చిగురుమామిడి మండలం : కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని ఆధ్యాత్మికం క్షేత్రం శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో బీజేపీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆద్వర్యంలో ఈ యోగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ గా రాష్ట్రయ స్వయం సేవక్ సంఘ్ తిమ్మాపూర్ ఖండ కార్యవాహ్ ఆవుల కుమార్ మరియు వక్త గా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా సేవా ప్రముఖ్ మెగిలి సంపత్ మాట్లాడుతూ యోగా నేర్పుతూ రోజు యోగా చేయడం వలన మానవ శరీరానికి మరియు మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడుతుందని గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి జూన్ 21 ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఏర్పాటు చేసిన తర్వాత ప్రపంచ దేశాలన్నీ యోగా ను నేర్చుకుంటున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, చిగురుమామిడి మండల ఉపాధ్యక్షులు కంది శంకర్, అచ్చ రవీందర్, తాజా మాజీ ఉపసర్పంచ్ బుద్ధార్తి మహేందర్,భీమర లక్ష్మణ్,నక్క రాజేందర్,పడాల శ్రీనివాస్, పొగాకుల రమేష్,గోలి ప్రతీనవ్ రెడ్డి,బూత్ అధ్యక్షులు కయ్యం రజనీకాంత్,నమిలికొండ ప్రశాంత్, వెంకటేష్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



నిర్మల్ జిల్లా బైంసా : భైంసా మండలం లోని వాలేగాం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉదయం 8: 30 నిముషాలకు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధిక మాట్లాడుతూ...అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాను ప్రతిరోజు ఆరోగ్య



సంరక్షణలో భాగంగా ఉదయం పాటిస్తామని ప్రమాణం చేయాలని విద్యార్థులకు సూచిస్తూ యోగా ద్వారా మానసిక శారీరక దృఢత్వాన్ని సాధించడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకుంటూ కోట్లు ఖర్చుపెట్టిన దక్కనటువంటి ఆరోగ్యం యోగ ద్వారా సాధ్యమవుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోనియా, లక్ష్మణ్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత




నిర్మల్ జిల్లా బైంసా : బైంసా పట్టణ కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 14వ వర్ధంతి సందర్భంగా జయశంకర్ కాలనీలో గల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జయశంకర్ సార్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అదేవిధంగా బంగారు తెలంగాణ ఏర్పాటు కోసం తన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లే బాధ్యత తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ సార్ కు సముచిత స్థానాన్ని కల్పిస్తూ రాష్ట్ర ఉన్నత పురస్కారాన్ని అందజేయాలని పలువురు కోరారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్, బైంసా పట్టణ అధ్యక్షుడు గోపాల్ ,కోశాధికారి అశోక్ చారి కృష్ణమూర్తి, బెజ్జంకి శ్రీనివాస్ ,దశరథ్ ,వెంకటేష్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఫిట్టర్లకు నెలకు 3 ప్లేడేలు కల్పించాలి

## హెచ్ఎంఎస్ మందమర్రి వైస్ ప్రెసిడెంట్ జె. శ్రీనివాస్




రామకృష్ణాపూర్ : సివిల్ డిపార్ట్మెంట్ లో జనరల్ అసిస్టెంట్ కార్మికుల కొరత తీవ్రంగా ఉందని మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె. శ్రీనివాస్ ఆరోపించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ సివిల్ ఫిల్టర్ బెడ్ యందు జె. శ్రీనివాస్, హెచ్ఎంఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి మాట్లాడుతూ సివిల్ డిపార్ట్మెంట్ ను సింగరేణి యాజమాన్యం పనికిరాదనే విధముగా భావిస్తున్నారని ఆరోపించారు. ఆ డిపార్ట్మెంటు ప్రజలతో మమేకమై ఉందని ఒక సంక్షేమమైన మూలస్తంభం అని అన్నారు. సివిల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఫిట్టర్లకు తప్పనిసరిగా నెలకు 3 ప్లేడేలు కల్పించాలని డిమాండ్ చేశారు. తప్పనిసరిగా పని భారం తగ్గించే విధంగా జనరల్ అసిస్టెంట్ కార్మికులను పెంచాలని సివిల్ కార్మికులందరికీ రెయిన్ జాకెట్, టార్చ్ లైట్లను విధిగా అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెచ్ ఎం ఎస్ నాయకులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి రామస్వామి పులిపాక గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




చిలుకూరు (ప్రబాత సూర్యుడు): మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో , పాఠశాలల్లో బిజెపి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం ఐదు నిమిషాలు అయినా యోగ చేయాలని సూచించారు. యోగాతో ఆరోగ్యం మంచిగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గిరిబాబు, ఎంఈఓ గురవయ్య, జిహెచ్ఎంలు ,ఉపాధ్యాయులు, పార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు ఉన్నా నీరు రాదన్నా..?

## జహీరాబాద్, న్యాల్కల్ రైతులకు అందని సాగు నీరు...!!



జహీరాబాద్ జూన్ 21: : సంగారెడ్డి జిల్లాలోని పెద్ద ప్రాజెక్టులలో ఒకటైన జహీరాబాద్ మండలం కొత్తూర్ (బి) నారింజ వాగు ప్రాజెక్టు నీటితో కళకళలాడుతోంది. వందలాది ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు పట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. వర్షాకాలంలో కురిసే వర్షాలతో నారింజ వాగు ప్రాజెక్టులోని జహీరాబాద్, న్యాల్కల్, కోహీర్, ఝరాసంగం మండలాల పరిధిలోని వాగులు, వంకలు, చెక్డ్యాంల ద్వారా వరద నీరు భారీగా తరలివస్తుంది. ఫలితంగా ప్రాజెక్టు గేట్ల మీదుగా వరద నీరు కర్ణాటక వైపు తరలివెళ్తుంది. జహీరాబాద్ ప్రాంతంలోనే పుట్టినా నారింజ వాగు ఇక్కడి రైతులకు ఉపయోగపడుతున్నది చాలా తక్కువ. సాగు నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన కాలువలు సక్రమంగా లేకపోవడంతో చివరి అయకట్టుకు నీరందించే పరిస్థితి లేదు. ప్రాజెక్టులో నీరు పుష్కలంగా ఉన్నా కాల్వల ద్వారా అందిస్తే పంటలను పండించుకోవచ్చన్న రైతుల ఆశలు తీరడం లేదు. ప్రాజెక్టులో నుంచి వృథాగా కర్ణాటకకు ప్రాంతానికి తరలిపోతున్న జలాలను కొంత మేర సద్వినియోగం చేసుకునేందుకు జహీరాబాద్ మండలంలోని కొత్తూర్ (బి) గ్రామ శివారులో గల నారింజ వాగుపై 1970 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మించింది. 1971లో ప్రాజెక్టు కింద 15 కిలో మీటర్ల దూరం కుడి, ఎడవ కాల్వలను తవ్వించి ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు కింద న్యాల్కల్, జహీరాబాద్ మండలాల పరిధిలోని 3,500 ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అయినప్పటికీ ఏ కాల్వ కూడా సాగుకు అనువుగా లేకుండా పోయింది. దీంతో ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో గుంట భూమికి సాగునీరు పారిన దఖలాలు లేవు. ఈ ప్రాజెక్టు నీటి సామర్థ్యం 85 మిలియన్ క్యూబిక్ ఫీట్స్ ఉంది. గత ప్రభుత్వ పాలనలో చేపట్టిన జన్మభూమి, జలయజ్ఞం, మిషన్ కాకతీయ పథకాలు కూడా ప్రాజెక్టు దశను మార్చలేకపోయాయి. దీంతో ఏటా వర్షాకాలం ప్రారంభంలోనే ప్రాజెక్టు వరదనీటితో నిండిపోయి గేట్లపై నుంచి వృథాగా కర్ణాటకవైపు వెళ్తుంది. ఈ నీరు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లాలోని కరింజ వాగు ప్రాజెక్టులోని చేరుతుంది. అక్కడి రైతులకు సాగుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. 2012 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం రూ.5.77 కోట్లతో ప్రాజెక్టు షటర్లు, కట్ట మరమ్మత్తులను చేయించింది. 2015 సంవత్సరంలో ప్రాజెక్టు కింద అయకట్టుకు నీరందించేందుకు కుడి, ఎడవ కాల్వల మరమ్మత్తుల పనులు అసంపూర్తిగా చేపట్టి వదలివేశారు. మూడు సంవత్సరాల క్రితం రూ.18 లక్షలతో ప్రాజెక్టులో పూడికతీత పనులు నామమాత్రంగానే చేశారు. వివిధ కారణాలతో ప్రాజెక్టును పట్టించుకోకపోవడం, కాల్వల నిర్మాణం తదితర మరమ్మత్తు పనులను చేపట్టకపోవడం వల్ల ఈ ప్రాంత రైతులకు ఏ మాత్రం ఉపయోగం లేకుండా పోతుంది. ప్రతి ఏటా ప్రాజెక్టులోకి వరద నీరు రావడం.. వృథాగా కర్ణాటక వైపు వెళ్లిపోవడం జరుగుతోంది. అయినా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డికి ప్రాజెక్టు మరమ్మత్తులు చేపట్టాలని వినతి పత్రాన్ని అందజేశారు. సంబంధిత అధికారులు ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం రూ.14 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడంతో ఆయా మండలాల రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. కానీ ప్రభుత్వం ప్రాజెక్టు పూడికతీత, మరమ్మత్తులకు నిధులను మంజూరు చేయలేదు. వేసవికాలం ముగిసి వర్షాకాలం ప్రారంభమైనా ప్రాజెక్టులో పూడికతీత, మరమ్మత్తు పనుల



ఊసేలేకపోవడం రైతులను నిరాశపరిచింది. అయినప్పటికీ దశాబ్దాలుగా ప్రాజెక్టు కింద ఆయకట్టు సాగుకు నోచుకోకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటకకు వృథాగా పోతున్న వరదనీటిని అరికట్టి, ప్రాజెక్టులో పూడికతీత పనులు చేపట్టి, కాల్వలకు మరమ్మతు పనులు చేయించి సాగుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ చివరి శ్వాస వరకు తెలంగాణే లక్ష్యం

మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప.

ప్రొఫెసర్ జయశంకర్ జాతిపితగా రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.

మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళులు.




టేక్మాల్: : తొలి, మలి తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ అలుపెరుగని పోరాటం చేశారని, చివరి శ్వాస వరకు తెలంగాణ లక్ష్యంగా పోరాడారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రొఫెసర్ జయశంకర్ సేవలను కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప మాట్లాడుతూ... తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర వెలకట్టలేనిదని, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలోనే తెలంగాణ సాధ్యమవుతుందని ఆయన గ్రహించారని ఆయన అన్నారు. జయశంకర్ భౌతికంగా లేకపోయినా ఆయన ఆశయ సాధనలను కేసీఆర్ ముందుకు తీసుకెళ్లారని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే అగ్రగామిగా నిలిపించారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించేలా చేశారని ఆయన కొనియాడారు. ఆయన తెలంగాణ జాతిపితగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ మాజీ ఎంపీటీసీ కమ్మరి సిద్ధయ్య, నారాయణఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విజయ్.చింతా రవి,సుబేదార్ సురేస్.నారాయణ, సాయిలు,శ్రీశైలం, రాజేందర్.దుర్గయ్య మతిన్,వసీం.యాదగిరి,వసంత్ నాయక్,యాదయ్య, రమేష్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టల్ విల్లాస్‌లో వైభవంగా అంతర్జాతీయ యోగా డే

## అత్యంత ఆత్మీయ వాతావరణంలో యోగా దినోత్సవం వయోవృద్ధులు సైతం యోగా డేలో పాల్గొనడం విశేషం



వనస్థలిపురం - ప్రభాత సూర్యుడు: శనివారం యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం పరిధిని క్రిస్టల్ విల్లాస్ ఆవరణంలోని సెంట్రల్ పార్క్లో యోగా మరియు ధ్యాన కార్యక్రమం అత్యంత ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని యోగా నిపుణులు కె. అనిల్ నేతృత్వంలో నిర్వహించారు. ఆయన మార్గనిర్దేశన లో నిర్వహించిన యోగా సెషన్, మానసిక శాంతి, శారీరక ఆరోగ్య పరిరక్షణపై ప్రాధాన్యతను నొక్కి చెప్పింది. ఈ సందర్భంగా క్రిస్టల్ విల్లాస్ నివాసులు పెద్ద సంఖ్యలో హాజరై యోగాసనాల్లో పాల్గొని, ఆరోగ్యమేమహాభాగ్యమన్నసత్యాన్ని మరోసారి గుర్తు చేసుకున్నారు. క్రిస్టల్ విల్లా వాసుల ఏకతత్వానికి, ఆరోగ్య పరిరక్షణ పట్ల ఉన్న చైతన్యానికి అద్దం పడుతోంది. ముఖ్యంగా వయో వృద్ధులు సైతం స్ఫూర్తితో పాల్గొనడం



ఈ వేడుకకు విశిష్టతను చేకూర్చింది. ఇది కేవలం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే యోగా కార్యక్రమమే కాదు, సమాజంలో మానవీయత,ఆత్మీయత పెంపొందించే శ్రమయాగంగా మారింది. క్రిస్టల్ విల్లాస్‌లో యోగా దినోత్సవాన్ని గౌరవంగా, ఘనంగా జరపడం ప్రతి వయోవృద్ధునికి స్ఫూర్తిదాయక మైందని పాల్గొన్న కాలనీవాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ నిర్వహక కమిటీ పక్షాన కానాల శ్యామ్ సుందర్ రావు యోగా నిపుణులు కె. అనిల్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీవీవీ. సత్యనారాయణ, కానాల శ్యామ్ సుందర్ రావు, ఎం. అశోక్, జావేద్, డా. సత్యనారాయణ, జగన్మోహన్ రావు,నాగన్న, వీరస్వామి, మధుసూదన్, సుధాకర్, శివారెడ్డి, విశ్వేశ్వర రావు, అంజిరెడ్డి, హనుమంత రావు, సోమేశ్వర్ రావు, కవిత,సత్యవతి, కల్పన, సారిక తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



చింతపల్లి - ప్రభాత సూర్యుడు: చింతపల్లి మండలం కురుమేడు గేట్ నవోదయ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో స్కూల్ కరస్పాండెంట్ జంగయ్య మరియు అధ్యాపకులు చక్కగా యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధ్యానం, ప్రాణాయామం ఇతర యోగ ఆసనాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు యోగాసనాలు చేస్తూ



పిల్లలకు ఎలా చేయాలో చూపించి పిల్లలతో చేపించడం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జంగయ్య మాట్లాడుతూ.. పిల్లలందరూ వారి వారి ఇంటి దగ్గర ప్రతిరోజు ఉదయం యోగ చేయాలని, తద్వారా క్రమశిక్షణ, జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని, ఏకాగ్రతతో ఉంటారని తెలిపారు ఎవరైతే యోగ సాధనాలు చేస్తారో వారి జీవితంలో సానుకూల మార్పులు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ ఛానల్ శంకర్ పై నిప్పులు చెరిగిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి



తాడ్వాయి (ప్రభాత సూర్యుడు): గత రెండు రోజులుగా వివిధ సామాజిక మాధ్యమంలో ములుగు నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి నీకోరికనే మంచి మనసున్న నాయకురాలు ఆదివాసి ముద్దు బిడ్డ అయినటువంటి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క గారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సీతక్క గారు కరోనా సమయంలో నిరుపేదల ఆదుకున్న తీరని నెత్తికి రుణాలు చుట్టి సర్ పెట్టుకొని వాగులు వంకలు దాటుతూ పేదలకు పంచిన పద్ధతి విధానాన్ని టిఆర్ఎస్ పార్టీ పెంపుడు కుక్కలతో ఒక్కొక్క ఆయన వ్యక్తి తన సొంత యూట్యూబ్ ఛానల్ లో సీత గారిని ప్లేట్ చేస్తూ మాట్లాడితే ప్రవర్తన ప్రజల తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం ఇదేవిధంగా కొనసాగితే తప్పకుండా భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కళ్యాణి హెచ్చరించారు. కార్యక్రమంలో ములుగు జిల్లా మండల మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి సీతక్క గారికి పాలాభిషేకం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘు.




ఏటూరు నాగారం (ప్రభాత సూర్యుడు): రైతు భరోసా భూభారతి చట్టం తెచ్చి రైతు సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ శాఖలో ఏర్పాటు చేసి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిన సన్నబియ్యాని పేద ప్రజలకు అందించిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతును చేయడం లక్ష్యంగా ముందు సాగుతున్న ప్రజా ప్రభుత్వానికి మండల పార్టీ అధ్యక్షుడు రఘు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సీతక్క పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు గారికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘు మాట్లాడుతూ రైతు భరోసా ఇచ్చినందుకు సన్నబియ్యం పేద ప్రజల పంపిణీ చేసిన రైతులందరికీ ఇచ్చినందుకు సిద్ధంగా ఉన్నందుకు ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు ఇచ్చినందుకు ప్రజల నుండి




రైతుల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అందరూ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపినందుకు ఈ రోజున రైతు భరోసా సంబరాలు మండల కేంద్రంలో బస్టాండ్ లో నిర్వహించడం జరిగిందని రఘు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన రిషబ్ పంత్..
# రోహిత్ శర్మ రికార్డు బ్రేక్



టెస్టు క్రికెట్‌లో టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ మరోసారి తన సత్తా చాటాడు. లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో పంత్ ఫియర్‌లెస్ ఇన్నింగ్స్ ఆడాడు. యశస్వి జైశ్వాల్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన రిషబ్.. తనదైన స్టైల్లో బ్యాటింగ్ చేశాడు. మొదటి రోజు ఆటముగిసే సమయానికి పంత్ 65 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో ఇప్పటివరకు 6 ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. ఈ క్రమంలో పంత్ ఓ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.

**హిట్‌మ్యాన్ రికార్డు బ్రేక్..**

వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ హిస్టరీలోనే అత్యధిక సిక్సర్లు బాదిన భారత ఆటగాడిగా పంత్ రికార్డులెక్కాడు. పంత్ ఇప్పటివరకు డబ్ల్యూటీసీలో 35 మ్యాచ్‌లు ఆడి 58 సిక్సర్లు బాదాడు. ఇంతకుముందు ఈ రికార్డు టీమిండియా మాజీ టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ(56) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో రోహిత్‌ను రిషబ్ అధిగమించాడు. ఇక ఓవరాల్‌గా ఈ ఫీట్ సాధించిన జాబితాలో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్(83) అగ్రస్థానంలో ఉండగా.. పంత్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 359 పరుగులు చేసింది. భారత ఇన్నింగ్స్‌లో కెప్టెన్ శుబ్‌మన్ గిల్(127 నాటౌట్), యశస్వి జైశ్వాల్(101) సెంచరీలతో మెరిశారు.



# ఆరోజు ముగ్గురం సెంచరీలు చేశామన్న సచిన్..



# గంగూలీ రిప్లై ఇదే



ఇంగ్లండ్ తో టెస్టు సిరీస్ ప్రయాణంలో టీమిండియా శుభారంభం అందుకుంది. లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో.. శుక్రవారం మొదలైన తొలి టెస్టు మొదటి రోజు ఆటలోనే పటిష్ట స్థితిలో నిలిచింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన గిల్ సేన.. 85 ఓవర్ల ఆటలో మూడు వికెట్ల నష్టానికి మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 359 పరుగులు సాధించి పట్టు బిగించింది. ఓపెనర్లలో కేఎల్ రాహుల్ (42) రాణించగా.. యశస్వి జైస్వాల్ (101) శతకంతో చెలరేగాడు. ఇక టీమిండియా టెస్టు సారథిగా తొలి మ్యాచ్‌లో శుబ్‌మన్ గిల్ కూడా అద్భుత సెంచరీతో మెరిశాడు. శుక్రవారం నాటి ఆట ముగిసే సరికి గిల్ 127 పరుగులతో క్రీజులో ఉండగా.. వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ 65 పరుగులతో అతడికి తోడుగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్‌లో మొదటి టెస్టులో తొలి రోజు టీమిండియా ప్రదర్శనపై బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ సంతృప్తి వ్యక్తం చేశాడు. కేఎల్ రాహుల్, జైస్వాల్, గిల్, పంత్‌లను ప్రశంసిస్తూ ట్వీట్ చేశాడు. "కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ భారత ఇన్నింగ్స్‌కు బలమైన పునాది వేశారు. ఇక అద్భుతమైన శతకాలు బాదిన జైస్వాల్, శుబ్‌మన్ గిల్‌లకు శుభాకాంక్షలు. రిషభ్ పంత్ కూడా వీరితో సమానంగా తన వంతు పని పూర్తి చేశాడు. టీమిండియా బ్యాటింగ్‌ను చూస్తుంటే.. నాకు 2002లో హెడింగ్లీలో.. రాహుల్ ద్రవిడ్, సౌరవ్ గంగూలీ, నేను తొలి ఇన్నింగ్స్‌లో శతకాలు బాదడం గుర్తుకువచ్చింది. ఆ టెస్టులో మేము గెలిచాము. యశస్వి, శుబ్‌మన్ తమ పని పూర్తి చేశారు. ఇక మూడో సెంచూరియన్ ఎవరు అవుతారో చూడాలి" అని సచిన్ టెండుల్కర్ పేర్కొన్నాడు. ఇందుకు టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ స్పందిస్తూ.. "హేయ్ చాంప్.. ఈసారి నలుగురు సెంచరీలు చేస్తారేమో.. పిచ్ బాగుంది.. పంత్.. కరుణ్ కూడా శతకాలు బాదుతారేమో! అయితే, 2002 నాడు తొలి రోజు పిచ్ స్వభావానికి ఇప్పటి వికెట్‌కు కాస్త తేడా ఉంది" అని బదులిచ్చాడు. కాగా 2002లో ఇదే వేదికపై సచిన్ టెండుల్కర్ గంగూలీతో కలిసి 249 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఇక టెండుల్కర్ 303 బంతుల్లో 193 పరుగులు సాధించగా.. గంగూలీ 128 రన్స్ స్కోరు చేశాడు. అదే విధంగా.. 'వాల్' రాహుల్ ద్రవిడ్ 148 పరుగులు చేయగా.. అప్పటి ఓపెనర్ సంజయ్ బంగర్ 68 రన్స్ రాబట్టాడు. కాగా ఇప్పటి వరకు ఇంగ్లండ్- టీమిండియా మధ్య టెస్టు సిరీస్‌ను పటౌడీ ట్రోఫీగా పిలిచేవారు. తాజాగా దీనికి టెండుల్కర్-ఆండర్సన్ ట్రోఫీగా నామకరణం చేశారు. ఇక దఫా పర్యటనలో భారత్ ఇంగ్లండ్‌తో ఐదు తలపడనుంది. దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి, స్పిన్ లెజెండ్ రవిచంద్రన్ అశ్విన్, రోహిత్ శర్మ టెస్టులకు గుడ్‌బై చెప్పిన తర్వాత.. టీమిండియా ఆడుతున్న తొలి సిరీస్ ఇదే. రోహిత్ స్థానంలో టెస్టు జట్టు కెప్టెన్‌గా పగ్గాలు చేపట్టిన యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్‌కు ఈ సిరీస్ ప్రతిష్టాత్మక?ంగా మారింది.

# మహిళలకోసం బెస్ట్ అండ్ హెల్దీ ఆసనాలు

మహిళల ఆరోగ్యానికి, అంతర్గత ఆనందానికి మేలైన సాధనంగా యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడతాయి. నేడు యోగా డే సందర్భంగా కొన్ని ఆసనాలు.

**హెల్దీగా.. హ్యాపీగా...**

కోణాసనం: సైడ్ యాంగిల్ పోజ్ గా పిలిచే ఈ ఆసనం వేస్తే.. శరీరం బాగా స్ట్రెచ్ అవుతుంది. కాళ్లు, చేతులకు బలం చేకూరుతుంది. వెన్ను నొప్పి, సయాటికా సమస్యకు పరిష్కారం లభిస్తుంది. వృక్షాసనం: నిటారుగా నిల్చొని, ఒక పాదాన్ని రెండవ కాలు మధ్యకి తీసుకొచ్చి, రెండు చేతులు తలమీదుగా పూర్తిగా పైకి నమస్కారం భంగిమలో తీసుకోవాలి. ఈ ఆసనం వల్ల మానసిక సమతుల్యత ఏర్పడి ఏకాగ్రత పెరుగుతుంది. పాద హస్తాసనం: నిటారుగా నిల్చొని, శరీరాన్ని ముందుకు వంచి, చేతులను పాదాలకు, తలను మోకాళ్లకు ఆనించాలి. దీనివల్ల నరాల వ్యవస్థ చురుకుగా మారి.. రక్త ప్రసరణ మెరుగవుతుంది. అర్ధ మత్స్యేంద్రాసన: మ్యాట్ పైన కూర్చొని, ఎడమ కాలుని కుడి తొడ పక్కగా తీసుకొచ్చి, నేల మీద ఉంచాలి. ఎడమ చేతిని ఎడమ మోకాలు నుంచి తీసుకొచ్చి, పాదం పట్టుకోవాలి. కుడి చేతిని నిటారుగా నేల మీద ఉంచాలి. ఈ ఆసనం వల్ల ఆక్సిజన్ లెవెల్స్ పెరిగి ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. సేతు బంధాసన: దీనిని బ్రిడ్జ్ పోజ్ అంటారు. ఇది కటి భాగం, గర్భాశయం, వెన్నుకి చాలా మంచిది. ఇది కటి కండరాలను బలోపేతం చేస్తుంది. పునరుత్పత్తి అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. మార్జాలాసనం: క్యాట్ -కౌ పోజ్ గా పిలిచే ఈ ఆసనం వెన్నెముక బలానికి, ఒత్తిడిని తగ్గించడంలోనూ సహాయపడుతుంది కటి కండరాలను ఫ్లెక్సిబుల్‌గా చేస్తుంది. బాలాసన: చైల్డ్ పోజ్ పెద్దలకు కూడా మేలు చేస్తుంది. ఇది ఒత్తిడిని తగ్గించడానికి, విశ్రాంతికి సహాయపడుతుంది. ఈ ఆసనం వెన్నునొప్పిని తగ్గించి, మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. భుజంగాసన: కోబ్రా పోజ్ గా పిలిచే ఈ ఆసనం ఛాతీ, వెన్ను భాగాలను బలోపేతం చేస్తుంది. ఇది శ్వాసను మెరుగుపరుస్తుంది. శక్తిని పెంచుతుంది. త్రికోణాసన: ట్రయాంగిల్‌పోజ్ వల్ల పాదాలు, కాళ్ళు, చేతులు, వెన్నును బలోపేతం అవుతాయి. శరీరానికి సమతుల్యతను అందిస్తుంది. మాలాసన: దీనిని గార్లాండ్ పోజ్ అంటారు. రెండు కాళ్ళను వెడల్పుగా ఉంచి, మోకాళ్ళ వరకు వంగి, చేతులను నమస్కారం స్థితికి తీసుకురావాలి. ఈ ఆసనం సాధన చేయడం వల్ల రుతుక్రమమం, మలబద్ధకం సమస్యలు తగ్గుతాయి. తొడ కండరాల శక్తి పెరుగుతుంది. ఈ ఆసనాలను రోజూ సాధన చేయడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరి శారీరక ఆరోగ్యం అభివృద్ధి అవుతుంది ఫలితంగా జీవన శైలిలో మంచి మార్పులు కలుగుతాయి.



# ఐపీవోల్లో ప్రముఖ ఎన్‌బీఎఫ్‌సీ, ఇతర కంపెనీలు




ఎన్‌బీఎఫ్‌సీ.. హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ పబ్లిక్ ఇష్యూకి రూ. 700%-%740 ధరల శ్రేణి ప్రకటించింది. ఈ నెల 25న ప్రారంభంకానున్న ఇష్యూ 27న ముగియనుంది. ఇష్యూలో భాగంగా రూ. 2,500 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీ చేయనుంది. వీటికి జతగా మాతృ సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ. 10,000 కోట్ల విలువైన షేర్లను విక్రయానికి ఉంచనుంది. ఇష్యూ ద్వారా రూ. 12,500 కోట్లు సమకూర్చుకోవాలని ఆశిస్తోంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 24న షేర్లను కేటాయించనుంది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం 20 షేర్లకు(ఒక లాట్) దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. ప్రస్తుతం హెచ్‌డీబీ ఫైనాన్షియల్‌లో ప్రయివేట్ రంగ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 94.36 శాతం వాటా కలిగి ఉంది. అనుబంధ సంస్థ విలువను రూ. 61,400 కోట్లుగా బ్యాంక్ మదింపు చేసింది. కాగా.. ఈక్విటీ జారీ నిధులను టైర్%-%1 మూలధన పటిష్టతకు హెచ్‌డీబీ కేటాయించనుంది. తద్వారా బిజినెస్ వృద్ధికి వీలుగా రుణాల విడుదల తదితర భవిష్యత్ పెట్టుబడి అవసరాలకు వినియోగించనుంది. జులై 2న బీఎస్‌ఈ, ఎన్ఎస్ఈలలో లిస్టకావచ్చు.

సంభవ్ స్టీల్ ట్యూబ్స్


ఎలక్ట్రిక్ రెసిస్టెన్స్ వెల్డెడ్(ఈఆర్‌డబ్ల్యూ) స్టీల్ పైపుల తయారీ కంపెనీ సంభవ్ స్టీల్ ట్యూబ్స్ పబ్లిక్ ఇష్యూ ఈ నెల 25న ప్రారంభంకానుంది. 27న ముగియనున్న ఇష్యూకి రూ. 77%-%82 ధరల శ్రేణి ప్రకటించింది. ఇష్యూలో భాగంగా రూ. 440 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా ప్రమోటర్లు మరో రూ. 100 కోట్ల విలువైన షేర్లను విక్రయానికి ఉంచనున్నారు. ఇష్యూ ద్వారా మొత్తం రూ. 540 కోట్లు సమకూర్చుకోవాలని ఆశిస్తోంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 24న షేర్లను కేటాయించనుంది. ఈక్విటీ జారీ నిధుల రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. దేశీయంగా ఈఆర్‌డబ్ల్యూ స్టీల్ పైపులు, స్ట్రక్చరల్ ట్యూబుల(హాలో సెక్షన్) తయారీలోని కీలక కంపెనీలలో ఒకటిగా సంభవ్ స్టీల్ నిలుస్తోంది.

ఐకాన్ ఫెసిలిటేటర్స్

చిన్న, మధ్యతరహా కంపెనీ(ఎస్ఎంఈ).. ఐకాన్ ఫెసిలిటేటర్స్ పబ్లిక్ ఇష్యూకి రూ. 85%-%91 ధరల శ్రేణి ప్రకటించింది. ఇష్యూ ఈ నెల 24న ప్రారంభమై 26న ముగియనుంది. ఐపీవోలో భాగంగా 21 లక్షల ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుంది. తద్వారా టెక్నికల్ ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసులందించే కంపెనీ రూ. 19.1 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. బీఎస్‌ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్ ద్వారా కంపెనీ లిస్టకానుంది. ఐపీవో నిధుల్లో రూ. 16 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు కేటాయించనుంది. మిగిలిన నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు వెచ్చించనుంది. ఎలక్ట్రికల్, క్యాప్టివ్ పవర్, బిల్డింగ్ మేనేజ్‌మెంట్‌తోపాటు వాటర్ ట్రీట్‌మెంట్ సర్వీసులు సమకూర్చుతోంది. అంతేకాకుండా ఫైర్ అండ్ సేఫ్టీ పరికరాలు, ఎలివేటర్లు, ఎస్కలేటర్ల నిర్వహణను సైతం చేపడుతోంది. 2025 మార్చి31కల్లా కంపెనీ 2,000 మందికిపైగా ఆయా విభాగాలలో నిపుణులైన ఉద్యోగులను కలిగి ఉంది.

# అదే జరిగితే పెట్రోల్, డీజిల్ రేట్లకు రెక్కలే!

ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో ముడిచమురు రేట్లు భగ్గుమన్నాయి. యుద్ధం మొదలైన గత శుక్రవారం నాడు (జూన్ 13న) ఒకే రోజున ఏకంగా 11 శాతం ఎగిసింది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ రేటు ఎకాయెకిన 70.50 డాలర్ల నుంచి 78.50 డాలర్లకు పెరిగి, ఆరు నెలల గరిష్టానికి చేరింది. వారం రోజులుగా ఆ గరిష్ట స్థాయిలోనే తిరుగుతోంది. యుద్ధం ఇదే విధంగా కొనసాగి, చమురు రవాణాకు కీలకమైన హర్ముజ్ జలసంధి ని ఇరాన్ గానీ మూసివేస్తే ముడి చమురు రేట్లు 120%-%130 డాలర్ల వరకు కూడా ఎగిసే అవకాశం ఉందని అంచనాలు నెలకొన్నాయి. ఒకవేళ అదే జరిగితే, దేశీయంగా పెట్రోల్, డీజిల్ రేట్లకూ రెక్కలు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. భారతదేశం ఇరాన్ నుండి నేరుగా చమురు దిగుమతి చేసుకోకపోయినా, మధ్యప్రాచ్య స్థిరత్వం ప్రభావం భారతీయ మార్కెట్‌పై పడుతుంది. పర్షియన్ గల్ఫ్ ను గల్ఫ్ ఆఫ్ ఒమన్, అరేబియా సముద్రంతో కలుపుతూ హర్ముజ్ జలసంధి ప్రపంచంలోని అత్యంత కీలకమైన చమురు రవాణా కేంద్రాలలో ఒకటిగా ఉంది. ఇది ఇరాన్, ఒమన్ మధ్య ఇరుకైన జలమార్గం. పర్షియన్ గల్ఫ్ నుండి ముడి చమురు ఎగుమతుల్లో 85% కంటే ఎక్కువ దీని ద్వారా వెళుతుంది. 2024లో ఈ జలసంధి రోజుకు సగటున 20 మిలియన్ బ్యారెల్స్ ప్రవాహాన్ని చూసింది. ఇది ప్రపంచ పెట్రోలియం వినియోగంలో ఐదవ వంతు. ఇరాన్ ఈ జలసంధిని అడ్డుకోవడం గానీ, ఏదైనా అంతరాయం జరిగితే చమురు కొరత తీవ్రమై ధరల పెరుగుదలకు దారితీస్తుంది. భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు ఈ మార్గం గుండా వెళ్ళే చమురును అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్నందున, సరఫరాలో అంతరాయాల వల్ల ఈ దేశాలు ఏదైనా ఎక్కువగా ప్రభావితమవుతాయి.




# పండంటి కాపురానికి పక్కా లెక్కలు, చిట్కాలు




ఇటీవలి కాలంలో వివాహ బంధం మూణ్ణాళ్ల ముచ్చటగా మిగిలిపోతున్న సంఘటనలు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. రెండు మనసులు కలిసి కలకలం సంతోషంగా జీవించాల్సిన జంటలు పగలు ప్రతీకారాలతో రగిలిపోతున్నాయి. చివరికి ఒకర్నొకరు అంతం చేసుకుంటున్న ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయి. పెళ్లంటే నూరేళ్ల పంట అన్నట్టు దంపతులు హాయిగా, మేడ్ ఫర్ ఈచ్ అదర్ అన్నట్టుగా ఉండాలంటే ఏం చేయాలి? టిప్ ఆఫ్ ది డే లో భాగంగా అన్యోన్యమైన పండంటి కాపురానికి పాటించాల్సిన లెక్కలు, టిప్స్ తెలుసుకుందాం. ఏ బంధానికైనా విశ్వాసం, నమ్మకం బలమైన పునాదిగా ఉంటాయి. ఒకరి పట్ల ఒకరికి ప్రేమ, అనురాగం ఉన్నపుడు భార్యభర్తల బంధం కూడా నూరేళ్లు కొనసాగుతుంది. భార్యభర్తలంటే కలహాలు ఉండవని కాదు, బేధాభిప్రాయాలు ఉండవనీ కాదు. కానీ ఒకరి అభిప్రాయాల్ని ఒకరు గౌరవించుకోవాలి.ఒకరి పొరబాట్లను, తప్పులను అర్థం చేసుకోవాలి. నాదే పంతం, అన్నట్టుగా కాకుండా, సమయానికి తగు.. అన్నట్టు సర్దుకుపోవాలి. ఒక్కోసారి వెనక్కి తగ్గాలి. అవసరమైత రాజీ పడాలి. అదే అందమైన దాంపత్య జీవితానికున్న అర్థం పరమార్థం. మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా ఉండాలంటే కొన్ని చిట్కాలు

**పెళ్లికి ముందే అన్ని విషయాలు పరస్పరం చర్చించుకోవాలి.**

ఇద్దరి మధ్య బంధానికి అంగీకారం ఉందా లేదా అనేదాన్ని పరస్పరం గట్టిగా నిర్ధారించుకోవాలి. అందమైన బంధానికి కమిట్‌మెంట్, కమ్యూనికేషన్ కీలకం. నిజాయితీకి పెద్ద పీట వేయాలి. ఉద్యోగం, ఆస్తులు, సంపాదన ఇలాంటి విషయాలో అబద్ధాలకు తావుండ కూడదు. పెళ్లి తరువాత ఇంటా బయటా పనుల్లో ఒకరికొకరు సహకరించుకోవాలి. బడ్జెట్, ఇంటి ఖర్చులు సహా అన్ని విషయాల్లో పరస్పరం చర్చించుకొని నిర్ణయాలు తీసుకోవాలి. తప్పు ఒప్పులకు సమానంగా బాధ్యత తీసుకోవాలి. ఒకళ్ల గురించి ఒకరు పట్టించుకోవాలి. ఒకరికొకరు అండగా ఉండాలి. ముఖ్యంగా అనారోగ్యం విషయాల్లో ఒకరికొకరు శ్రద్ధపెట్టాలి. 'నేను ఉన్నాను' అనే భరోసా ఇచ్చుకోవాలి ఎపుడూ సంసార సాగరంలో పడిపోకుండా అడపాదడపా, కనీసం పెళ్లి రోజులు, పుట్టిన రోజుల్లో అయినా ఇద్దరికీ నచ్చేలా కొంత సమయాన్ని గడపండి. ఇది జీవితంలో మరింత రీఛార్జ్ అవ్వడానికి ఉపయోగ పడుతుంది. ఇద్దరి మధ్య బంధం, ప్రేమ బలపడడానికి కూడా దోహదపడుతుంది. చివరికి ఏవైనా చిన్ని చిన్న మనస్పర్థలు వచ్చినా కూర్చుని చర్చించుకుంటే శ్రావణమేఘాల్లా ఇట్టే తొలగిపోతాయి. మనసులో పెట్టుకొంటే మరింత వేధిస్తాయి. నలుగురి ముందూ గొడవపడటం, ముఖ్యంగా పిల్లల ముందు వాగ్వాదానికి దిగడం అస్సలు చేయవద్దు. ఇది మీ జీవితంతోపాటు, పిల్లల జీవితాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

# ఆ పెద్ద సినిమాలతో పాటు..
# కుబేర కూడా కూర్చోబెట్టిందిగా..





బిజినెస్ పరంగా థియేటర్లు మళ్ళీ జోరందుకోవడం ఎంతగానో అవసరమైందని అనిపిస్తున్న టైంలో, "కుబేర" అనే సినిమా మంచి బూస్ట్ ఇచ్చింది. టాలీవుడ్ నుంచి వచ్చిన ఈ థ్రిల్లింగ్ ఎంటర్టైనర్ బాక్సాఫీస్ వద్ద సాలిడ్ ఓపెనింగ్స్ తో షురూ అయింది. థియేటర్స్ బీభత్సంగా నిండిపోతున్నాయి అంటే ఈ సినిమాకి వచ్చిన హైప్ అర్థం చేసుకోవచ్చు. సైలెంట్‌గా వచ్చిన సినిమా, సెన్సేషనల్ హిట్‌గా మారిన తీరు ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఇటీవల కాలంలో మన దగ్గరే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో వచ్చిన కొన్ని భారీ సినిమాలు 'ఆర్ఆర్ఆర్', 'పుష్ప 2', 'అనిమల్' వందల కోట్ల వసూళ్లు కొల్లగొట్టాయి. అయితే ఈ సినిమాల్లో ఒక కామన్ పాయింట్ కూడా ఉంది. అదే.. మూడు గంటలకు పైగా నిడివి. ఇప్పటి జెనరేషన్‌కి దీర్ఘకాలం స్క్రీన్‌పై కూర్చోవడం కష్టమేనని ఎవరైనా భావిస్తే, ఈ సినిమాలు ఆ అభిప్రాయాన్ని తిరగరాసాయి. ఇప్పుడు "కుబేర" కూడా ఆ లిస్టులో చేరిపోయింది. ఈ సినిమాకి సుమారు 3 గంటల 15 నిమిషాల నిడివి ఉన్నప్పటికీ, ప్రేక్షకులు ఉత్సాహంగా చివరి వరకూ కూర్చున్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల తన రెగ్యులర్ సబ్జెక్టుల నుంచి బయటకు వచ్చి, థ్రిల్లర్ జానర్‌లో మరోసారి తన మాస్టర్ గేమ్ ను చూపించారు. ధనుష్, నాగార్జున లాంటి విలక్షణ నటులు కలిసి తెరపై ఆ మేజిక్‌ని మరింత బలపరిచారు. కథనం నుంచి బిజినెస్ వరకు ప్రతి దాంట్లో కుబేర ప్రత్యేకత చూపించింది. హ్యూమన్ ఎమోషన్, సస్పెన్స్, డైలాగ్ రైటింగ్ అన్నింటిలోనూ టాప్ క్లాస్ వర్క్ కనిపించింది. ఈ సినిమా సక్సెస్‌తో మరోసారి రన్‌టైమ్ ఎఫెక్ట్‌పై చర్చ మొదలైంది. చాలా మంది రన్‌టైమ్ ఎక్కువగా ఉంటే ఆడియెన్స్ తట్టుకోలేరని అనుకుంటారు. కానీ కంటెంట్ కరెక్ట్‌గా ఉంటే.. ఎమోషన్, ఇంటెన్సిటీ, టేకింగ్ అన్ని క్లారిటీగా ఉంటే.. లెంగ్త్ పెద్ద విషయమే కాదని మరోసారి కుబేర నిరూపించింది. ఇదే ట్రెండ్‌తో చూస్తే, రాబోయే రోజులలో కూడా ఎక్కువ నిడివి ఉన్న సినిమాలకీ మంచి అవకాశాలున్నాయి. ముఖ్యంగా థియేటర్ అనుభూతిని కోరుకునే ప్రేక్షకులకు, కథలో లీనమై ఆ ప్రయాణాన్ని ఆస్వాదించాలనుకునే వారికి ఇది బూస్ట్ లా మారుతుంది. ఇక కుబేర సినిమా బాక్సాఫీస్ వద్ద ఇంకా ఎలాంటి కలెక్షన్స్ అందుకుంటుందో చూడాలి.

# అసలు కన్ఫ్యూజన్ తీరింది!





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హై అక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ "ఓజి" సినిమాపై అభిమానుల్లో క్రేజ్ ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. యువ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న ఈ మూవీ ఇప్పటికే షూటింగ్ దాదాపు పూర్తవుతూ, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. పవర్ఫుల్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో పవన్ కళ్యాణ్ కనిపించనున్న ఈ సినిమా, స్టైల్, మేకింగ్, పవన్ లుక్‌తో అప్పుడే సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసింది. గత ఏడాదే సినిమాను విడుదల చేయాలనుకున్నప్పటికి, రాజకీయ, ఇతర సినిమాల కారణంగా అది ఆలస్యం అయింది. అయితే ఇటీవల "హరిహర వీరమల్లు" విడుదలకు సంబంధించి ఒక క్లారిటీ రాకపోవడంతో "ఓజి" మూవీ రిలీజ్‌పై అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. వీరమల్లు ముందే వస్తుందా? అదే తేదీకి వస్తే ఓజి వాయిదా పడిపోతుందా? అనే ప్రశ్నలు అభిమానులను కలవరపెట్టాయి. రెండు కూడా బిగ్ బడ్జెట్ సినిమాలే కావడం వల్ల, ఒకదాన్ని మించి మరోదాన్ని ముందు రిలీజ్ చేయలేరు అని సినీ వర్గాలు అంటున్నాయి. వీటిలో ఓ సినిమా రిలీజ్ తాకిడితో మరొకటి దెబ్బ తినే అవకాశం ఉండటంతో స్పష్టత అవసరం అయింది. ఇప్పుడు ఫైనల్ గా "హరిహర వీరమల్లు" జూలై 24న విడుదల కానున్నట్లు అధికారిక పోస్టర్ ద్వారా కన్ఫర్మ్ అయ్యింది. దీంతో "ఓజి"కి దారి సాఫీ అయినట్టే. "ఓజి" హైప్‌కి ఎలాంటి ఆటంకం లేకుండా మేకర్స్ ప్లాన్ ప్రకారం రిలీజ్‌కి వెళ్లే అవకాశం లభించింది. ఇదే విషయాన్ని సోషల్ మీడియాలో "ఓజి" ఫ్యాన్స్ భారీగా సెలబ్రేట్ చేస్తున్నారు. "ఓజి" సినిమాకు తమన్ మ్యూజిక్ అందించగా, ఎమోషన్‌తో కూడిన యాక్షన్ కథతో తెరకెక్కుతోంది. ఈ సినిమాలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక మోహన్, అర్జున్ దాస్, శ్రీయ రెడ్డి ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. ముంబై గ్యాంగ్‌బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన ఈ చిత్రం పవన్ కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన స్టైలిష్ కథాంశంతో ఉండబోతుందని సమాచారం. ఇప్పటికే విడుదలైన టీజర్ పవన్ హావభావాలతో ట్రెండ్ క్రియేట్ చేయగా, మిగతా ప్రమోషనల్ మెటీరియల్‌పై భారీ అంచనాలున్నాయి. "ఓజి" విడుదలకు సంబంధించి త్వరలోనే మేకర్స్ క్లారిటీ ఇస్తారని సమాచారం. ఇప్పటికి "ఓజి" రిలీజ్ పై ఉన్న సందిగ్ధత తొలిగిపోయింది. ఇప్పుడు "ఓజి" ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్.

చరాడొాచ్చట.


# మోడర్న్ డిజైన్స్‌లో అనసూయ... స్టన్నింగ్ గ్లామర్!



టాలీవుడ్‌లో యాంకర్‌గా, నటిగా బలమైన గుర్తింపు తెచ్చుకున్న అనసూయ భరద్వాజ మరోసారి తన స్టైలిష్ లుక్‌తో అభిమానులను ఆకట్టుకున్నారు. తాజాగా ఆమె పర్పుల్ అండ్ యెల్లో కాంబినేషన్‌లో డిజైనర్ అవుట్‌ఫిట్ ధరించి ఇచ్చిన ఫొటోషూట్ పోజులు సోషల్ మీడియాలో హీట్ పెంచుతున్నాయి. ఈ అందమైన కలర్ కాంబినేషన్‌లోని డ్రెస్, ఆత్మవిశ్వాసంతో ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ అనసూయలోని ఫ్యాషన్ ఫ్లేర్‌ను మరోసారి నిరూపించాయి. ఈ ఫొటోలలో అనసూయ ధరించిన డిజైనర్ చోలీ, అలాగే లైట్ యెల్లో ఫ్లోయింగ్ స్కర్ట్ అభిమానుల్ని విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పింక్ బ్యాక్‌గ్రౌండ్‌లో వేసిన కొన్ని పోజులు మరో లెవెల్‌లో ఉండగా, అవుట్‌డోర్ ఫొటోలు మరింత నాచురల్‌గా అనిపించాయి. స్పష్టంగా చెప్పాలి అంటే... ఈ లుక్‌లో అనసూయ ఫ్యాషన్ ఐకాన్‌లా మెరిసిపోయారు. అనసూయ కెరీర్ విషయానికి వస్తే, 'జబర్దస్త్' షో ద్వారా మాస్ అభిమానులకు దగ్గరైంది. ఆ తరువాత 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప' వంటి సినిమాల్లో నటిగా తన వేరియేషన్ చూపించి మంచి పేరు సంపాదించుకుంది. ఆమె నటనకు గల డెఫినిషన్ ఒక్కటే... ఎంత మైనస్ రోల్ అయినా, ఎంత బోల్డ్ క్యారెక్టర్ అయినా న్యాయం చేస్తుంది. ఇటీవల ఆమె ఓటీటీ ప్రాజెక్ట్స్‌లోనూ యాక్టివ్‌గా మారింది. సినిమాలకే కాకుండా అనసూయ ఫ్యాషన్ గేమ్‌లోనూ ఎప్పటికప్పుడు ట్రెండింగ్‌లో ఉంటుంది. ప్రతి ఫొటోషూట్‌లోనూ ఒక కొత్త ప్రయోగాన్ని చేస్తూ, తన వయస్సు మీద కాదు తన స్టైల్ మీద దృష్టి పెట్టే తత్వం ఆమెను ప్రత్యేకంగా నిలబెడుతోంది. ట్రెండీ లుక్‌లతో పాటు ట్రెడిషనల్ డ్రెస్‌ల్లోనూ ఆమెకు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది.




# స్కూల్‌లో డ్రిల్ మాస్టర్‌గా చిరంజీవి!



చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో నయనతార కథానాయికగా నటిస్తున్నారు. శ్రీమతి అర్చన సమర్పణలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుష్మితా కొణిదెల ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాల్లో స్కూల్ డ్రిల్ మాస్టర్ శివశంకర వరప్రసాద్‌గా చిరంజీవి కనిపించనున్నారని ఫిల్మ్‌నగర్ టాక్. అలాగే గురువారంతో ముస్సోరీలో పూర్తయిన ఈ సినిమా రెండో షూటింగ్ షెడ్యూల్‌లో స్కూల్ నేపథ్యంలోని సన్నివేశాలను చిత్రీకరించారట అనిల్ రావిపూడి. ఈ సీన్స్‌లో చిరంజీవి, నయనతారతో పాటు ఈ చిత్రం ప్రధాన తారాగణం పాల్గొన్నట్లుగా తెలిసింది. ఇంకా ఈ సినిమాలోని ఓ అతిథి ?త్రలో వెంకటేశ్ నటిస్తారని, నటి క్యాథరీన్ మరో కీలక పాత్రలో కనిపిస్తారని టాక్. ఇక ఈ చిత్రాన్ని వచ్చే సంక్రాంతి సందర్భంగా రిలీజ్ చేయనున్నట్లుగా మేకర్స్ ఆల్రెడీ అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే.

కాలేజ్ లెక్చరర్‌గా చిరంజీవి ఆడియన్స్‌ను ఎలా ఎంటర్‌టైన్ చేశారో 'మాస్టర్' (1997) సినిమాలో చూశాం. మరి... స్కూల్‌లో డ్రిల్ మాస్టర్‌గా ప్రేక్షకులను ఎలా మెప్పించనున్నారో వచ్చే సంక్రాంతికి థియేటర్స్‌కి వెళ్లి

# ఇన్నాళ్లైనా అదే అందం!



అల్లరి నరేష్ హీరోగా వచ్చిన సిద్ధు ఫ్రమ్ సికాకుళం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మంజరి ఫడ్నిస్. టాలీవుడ్‌లో మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు దక్కించుకోవడంతో వరుస ఆఫర్లు సొంతం చేసుకుంది. 2008లో ఎంట్రీ ఇచ్చి ఇంకోసారి, శుభప్రదం, శక్తి వంటి సినిమాల్లో నటించింది. మొదటి సినిమాతో వచ్చిన ఫేమ్ తో ఆఫర్లు వచ్చాయి. కానీ ఆ తర్వాత వచ్చిన ఆఫర్లు సక్సెస్ కాకపోవడంతో టాలీవుడ్‌కి ఈ అమ్మడు దూరం కావాల్సి వచ్చింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి పెద్దగా గుర్తింపు రాకపోవడంతో ఇతర భాషల ఇండస్ట్రీలో ప్రయత్నాలు చేసింది. మంజరి చేసిన ప్రనయత్నాలు సఫలం అయ్యాయి. మలయాళం, హిందీ, మరాఠీ ఇలా పలు భాషల్లో సినిమా ఆఫర్లు వచ్చాయి. గత ఏడాది లోనూ ఈమె నటించిన సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ ఏడాదిలో ఈమె నటించిన పుణే హైవే సినిమా విడుదలైంది. సినిమా ఆఫర్లు అయితే వస్తున్నాయి కానీ పెద్దగా హిట్స్ పడటం లేదు. కేవలం సినిమాల్లో మాత్రమే కాకుండా ఈమె బుల్లితెర తో పాటు ఓటీటీలోనూ సందడి చేస్తూ ఉంది. షార్ట్ ఫిల్మ్, వెబ్ సిరీస్, టీవీ షోలు, మ్యూజిక్ ఆల్బమ్స్ ఇలా అన్ని చోట్ల మంజరి కనిపిస్తూ వస్తుంది. సోషల్ మీడియాలో ఈమెకి మంచి ఫాలోయింగ్ ఉంది. సుదీర్ఘ కాలంగా ఇండస్ట్రీలో ఉన్న ఈ అమ్మడిని ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా 5 లక్షల మంది ఫాలో అవుతూ ఉన్నారు. రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తుంది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ అప్పట్లోనే మంచి పేరు సొంతం చేసుకుంది. ఇప్పుడు అది నిజం అని నిరూపించే విధంగా మరింత అందంగా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లైనా ఇంకా అందం ఏమాత్రం తగ్గలేదు. తాజాగా ఈమె షేర్ చేసిన ఈ బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు కుర్రకారుకు పిచ్చెక్కిస్తున్నాయి. ఈ రేంజ్ అందాల ఆరబోత కేవలం ఈ అమ్మడికే సాధ్యం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట ఈమె ఎప్పుడు ఫోటోలు షేర్ చేసినా వావ్ అంటూ కామెంట్ చేసే వారు ఎంతో మంది ఉంటారు. వారు మరోసారి ఈ అమ్మడి బ్లాక్ అండ్ వైట్ క్లీ వేజ్ షో కవ్వింపు ఫోటో షూట్‌కి పాజిటివ్ కామెంట్స్ చేస్తున్నారు. వి ఇండియా ఛానల్‌లో సింగింగ్ రియాలిటీ షో లో పాప్ స్టార్స్ యొక్క ఇండియన్ వెర్షన్ రెండో సీజన్‌లో మంజరి కనిపించింది. మ్యూజికల్ బ్యాండ్ ఆస్మా కోసం ఫైనల్ వరకు చేరుకుంది. 2004లో రోక్ సాకో తో రోక్ అనే సినిమాలో నటించడం ద్వారా తన కెరీర్‌ను ప్రారంభించింది. జానే తు యా జానే నా విజయం సాధించడంతో బాలీవుడ్‌లో మంజరికి మంచి గుర్తింపు లభించింది. పలు అవార్డులను సొంతం చేసుకున్న ఈ అమ్మడు ఒక పాట కూడా పాడింది. పలు కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించిన కారణంగా బుల్లి తెరపై అప్పట్లో రెగ్యులర్‌గా కనిపిస్తూ ఉండేది. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఇలా అందాల ఆరబోత చేస్తూ వస్తుంది. టాలీవుడ్‌లో ఈ అమ్మడు రీ ఎంట్రీ ఇస్తే బాగుంటుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## హాలీవుడ్ వద్దు టాలీవుడ్ బెస్ట్.. పీసీ మైండ్ గేమ్



బాలీవుడ్ నుంచి అకస్మాత్తుగా నిష్క్రమించింది ప్రియాంక చోప్రా. ఒక అమెరికన్ గాయకుడిని పెళ్లాడి, అటుపై హాలీవుడ్ లో వరుసగా సినిమాలు, వెబ్ సిరీస్ లలో నటించింది. కానీ ఉన్నట్టుండి నేరుగా భారతదేశవ్యాప్తంగా మార్మోగుతున్న ఆస్కార్ విన్నింగ్ టాలీవుడ్ వైపు దృష్టి సారించింది. ఇక్కడ దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సినిమాకి సంతకం చేసింది. తనను వెతుక్కుంటూ వచ్చిన అవకాశాన్ని అస్సలు కాదనుకోలేదు. దీనికి కారణం... ఏమై ఉంటుంది? ఇది ఒక్కరోజులో ఒక్క క్షణంలో తీసుకున్న నిర్ణయమా? అంటే అవునని చెప్పలేం. ప్రియాంక చోప్రా హాలీవుడ్ కి వెళ్లినా అక్కడ సంతృప్తికరమైన కెరీర్ ని సాగించలేదని కూడా అర్థం చేసుకోవాలి. పెద్ద స్టార్ల సరసన అవకాశాలు దక్కినా, అవన్నీ రొటీన్ గా సాగాయి. ఇటీవలి సినిమాల్లోను క్వాంటికో, సిటాడెల్ సిరీస్ లలో చూసేసిన పాత్రలనే పీసీ రిపీట్ చేస్తోంది. ఈ సిరీస్ లలో నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రలను పోషించిన ప్రియాంక చోప్రా యాక్షన్ మోడ్ లో కనిపించింది. ఇప్పుడు మరోసారి %-%హెడ్స్ ఆఫ్ స్టేట్%-% సినిమాలోను పీసీ ఇదే తరహా పాత్రలో కనిపిస్తోంది. ఇదంతా చూస్తుంటే పీసీ ఉన్నట్టుండి మార్పు కోరుకుందనే అర్థమవుతోంది. ఇప్పుడు మహేష్ - రాజమౌళి సినిమాతో ఈ గ్యాప్ ని ఫుల్ ఫిల్ చేసుకోవాలని భావిస్తోంది. కొన్నేళ్లుగా భారతదేశంలో సినీపరిశ్రమలన్నీ ఒకే పరిశ్రమగా రూపాంతరం చెందుతున్నాయి. బాలీవుడ్ లో సినిమా తీసినా టాలీవుడ్ స్టార్లు నటిస్తున్నారు. టాలీవుడ్ లో సినిమా చేసినా టాలీవుడ్ స్టార్లు కనిపిస్తున్నారు. దీనివల్ల భిన్నత్వంలో ఏకత్వం సాధ్యమవుతోంది. ఇక హిందీ చిత్రసీమకు ధీటైన బడ్జెట్లతో తెలుగు, కన్నడం, తమిళంలో సినిమాలు తీస్తున్నారు గనుక ఇప్పుడు హీరోయిన్లకు ఏదో ఒక పెద్ద పరిశ్రమపై ఆధారపడాల్సిన అవసరం అసలే లేదు. అందువల్ల ప్రియాంక చోప్రా నేరుగా టాలీవుడ్ లో అడుగుపెట్టింది. బాలీవుడ్ అగ్ర కథానాయకులతో అవకాశాల కోసం కూడా అసలు వేచి చూస్తున్నట్టే కనిపించడం లేదు. బాలీవుడ్ లో తనకు అవకాశాలు రాకుండా కుట్ర జరిగింది! అని బహిరంగంగా ప్రకటించిన ప్రియాంక చోప్రా, ఇప్పుడు ఈ కొత్త అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తెలివిగా సౌతిండియన్ సినిమాలలో కీలక భూమిక పోషిస్తుందేమో చూడాలి.

Printed by RATNA GRAPHICS, at H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana. Published by CHERUKU UPENDAR on behalf of CHERUKU UPENDAR ( HAMSA PUBLICATIONS ), Printed at HYDERABAD and Pulblished at H.No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPUR MET MANDAL,Hayath Nagar, Pin: 501505, Rangareddy District/Hyderabad City,Telangana. *Editor : CHERUKU UPENDAR E-mail: prabhathasuryudueditor@gmail.com PRGI Reg No : TGTEL/25/A0555